
# కరీంనగర్ ప్రభాత వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 7 , డిసెంబర్ 2024 | 16 పేజీలు


## ఏడాదిలో పెద్దపల్లికి రూ. వెయ్యి కోట్లు నిధులు



16లో.. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

# పతనమైన.. పత్తి ధర





- ఇళ్లలోనే పత్తి నిల్వలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలో లక్షల ఎకరాల్లో సాగు
- తేమ ఉందని తగ్గించిన ధర
- నష్టపోతున్న పత్తి రైతులు

2 లో..

**ప్రభాతవార్త, కరీంనగర్ బ్యూరో:** ఆరుగాలం కష్టించి పనిచేశారు. ఎండనక వాననక అదే పనిగా పత్తి దిగుబడి సాధించేందుకు రైతులు పడ్డ శ్రమ ఎనలేనిది. ఈ ఏడాది పెట్టుబడి పెరిగినప్పటికీ మద్దతు ధర లభిస్తుందని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. పత్తి తేమగా ఉందని ధర తగ్గించడంతో పెట్టిన పెట్టుబడి పూడకపోగా రైతులు అప్పుల పాలై నష్టపోయారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధర తగ్గడంతో పత్తి రైతులకు పాలు పోను పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చేసరికి ఏదో ఒక ప్రతిబంధకము ఏర్పడడంతో రైతుల బాధలు చెప్పలేని పరిస్థితి. పత్తి ధర పతనంతో రైతులు బోరున విలపిస్తున్నారు. సాగు సమయంలో పరిస్థితులు అనుకూలించటంతో ఆనందపడ్డ రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత బాధపడాల్సి వస్తుంది. తేమతోపాటు పలు కారణాలు చూపుతూ రైతులను నష్టపరుస్తున్నారు.

2వ పేజీలో...

# రాజ్యాంగం నిర్మాణంతోనే సమాన హక్కులు



16వ పేజీలో...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ నిర్మాణంతోనే దేశంలో సమాన హక్కులు కలిగి ఉన్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ వాస్తవంగా భారతదేశం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొంది కీర్తి ప్రతిష్టలు నిర్వహింప చేయబడుతున్నాం అంటే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మార్గదర్శం భారతదేశం మన దాయ దేశాలతో పోల్చి చూస్తే ఈనాటికి కూడా ఒక ప్రజాస్వామ్యుత దేశంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ దేశం పుర అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ల కలుగుతుంది..

# అన్నంలో విషం ఇచ్చి స్పృహకోల్పోయాక ఎన్‌కౌంటర్ చేసారు


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

10లో..

## ఈ నెల 9న రాష్ట్ర బంద్ పాటించండి..

## మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: నవంబర్ 30వ తేది రాత్రి విప్లవద్రోహి ఇచ్చిన సమాచారంతో, మొలుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం, చెల్పాక గ్రామపంచాయితీ అడవుల్లోని పోల్‌కంప వాగు వద్ద గ్రేహౌండ్స్ బలగాలకు, ఏడుగురు విప్లవకారులకు అన్నంలో విషం ఇచ్చి, అతి కీరతకంగా చంపారు అంటూ భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిది జగన్ గురువారం రాత్రి పొద్దుపోయక విలేకరులకు పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు.

## నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో త్వరలో ప్రారంభం కాబోతున్న కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల నిమిత్తం 202425 విద్యా సంవత్సరం విధులు నిర్వహించుటకు గాను స్థానికంగా ఉండే మహిళ అభ్యర్థుల నుండి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు విద్యాధికారి శిరూప నాగభూషణం తెలిపారు. ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులు బీకాం అర్హత తో అకౌంటెంట్ ఒకరు , ఇంటర్ అర్హత తో ఏఎన్ఎం ఒకరు, ఎస్ఎస్సి అర్హతతో అటెండర్, డే వాచ్మెన్ ,నైట్ వాచ్మెన్ ,హెడ్ కుక్ ఒక్కో పోస్ట్ కొరకు , 7 వ తరగతి అర్హతతో అసిస్టెంట్ కుక్, స్కావెంజర్లు ఒక్కొక్కరు కాంటాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తులు సమర్పించే అభ్యర్థులు తేదీ 6122024 నుండి 9122024 సోమవారం రోజు సాయంత్రం 4:30 లోపు ఎమ్మార్పీ ఆఫీస్ బీర్పూర్ నందు సమర్పించగలరని తెలిపారు. ఇతర వివరాల కోసం కేజీబీవీ బీర్పూర్ ఎస్ఓ ఎం.రజిత 8008299004, ఎం.ఈ.ఓ నాగభూషణం 9490222042 సంప్రదించగలరు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన భారత మొట్ట మొదటి కేంద్ర లా అండ్ జస్టిస్ శాఖ మంత్రిగా సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ కీమ్యా నాయక్ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు .

## నూతన విద్యాశాఖ ని కలిసిన బి సి టి ఏ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల జిల్లా నూతన విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మొమెంటుతో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వికృతి లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం రాష్ట్ర కౌన్సిలర్ కాలేరు రాజన్న జిల్లా అధ్యక్షులు పులి రాంగోపాల్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటీకాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి,డిసెంబర్ 6,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ టోని మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేయకపోగా అక్రమ అరెస్టు లంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజా సమస్యల పై పోరాటం చేస్తే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులపై పదుల సంఖ్యలో అక్రమ కేసులు బనాయించింది మర్చిపోయారా అని ఫైర్ అయ్యారు.గతంలో చేసినా తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్టులు అనడం విడ్డూర అన్నారు.జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేదలకు వందల కొద్దీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని తోట అగయ్య అనడం ఆశ్చర్యకరమన్నారు.నిరుపేదలకు ఉండడానికి గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అనే మాట మరవద్దు అని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని మీ నాయకులు లక్షల్లో డబ్బులు తీసుకుంది వాస్తవం కాదా అని ఆరోపించారు. కేసీఆర్ నగర్ కు రండి,ప్రజా క్షేత్రంలో నిరూపిస్తం అని సవాల్ విసిరారు.వృద్ధాప్య పింఛన్లలలో సైతం దొంగ పాసు బుక్కులు సృషించి పేదల సొమ్మును దోచుకుంది మీరు,కౌన్సిలర్లు కాదా అని ఘాటు వాక్యాలు చేశారు.మరోసారి కాంగ్రెస్ నాయకుల పై అవాకులు,చవాకులు పేలితే సహించేది లేదు అని బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ ఆరెపల్లి బాలు, మండల నాయకులు లింగాల భూపతి బైరినేని రాము,మునిగల రాజు,చుక్క శేఖర్,కటకం రాజశేఖర్,భరత్,ఎగుర్ల ప్రశాంత్,చెన్నమనేని ప్రశాంత్,గుగ్గిల శ్రీకాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్,బాలసాని శ్రీనివాస్,పరశురాములు,కిషన్,హమీద్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

తంగళ్ళపల్లి,డిసెంబర్ 6,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ళ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లా మధు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అని అన్నారు. అంబేద్కర్ చేసిన కృషి వల్లే భారత రాజ్యాంగం మనకు అమలులోకి వచ్చి,నేడు రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు సాధించుకున్నామని అన్నారు. ప్రస్తుతం మనం సాధించుకున్న తెలంగాణ కూడా ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని పొందామన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషిచేసిన మహానీయుడని తాను రాజ్యాంగం అందిస్తున్న సందర్భంలో ఎన్నోసార్లు బాబాసాహెబ్ పై కుట్రలకు పూనుకున్నారన్నారు.తన కృషి ద్వారా రాజ్యాంగాన్ని అందించిన గొప్పమహానీయుడని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శ్రీనివాస్,శాగ దేవేందర్, రమేష్,రాజు,కొమురయ్య,ప్రవీణ్,సత్తిరెడ్డి,బాబు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ కు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని పాలితం గ్రామంలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో 20 లక్షల రూపాయల నిధులతో నూతన హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. అనంతరం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభాలు వచ్చే పంటపై దృష్టి పెట్టాలి

ప్రభాతవార్త ఎలిగేడు:

రైతులు వరి పంట కాకుండా ఆయిల్ ఫామ్ కూరగాయల సాగు ప్రొద్దుతిరుగుడు లాంటి పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన ఏలేటి అశోక్ రెడ్డికి చెందిన నాలుగు ఎకరాల 20 గుంటల భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలు అన్నాడి మంజుల మూడు ఎకరాల భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలను ఈవో ఉమాపతి పెట్టించారు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలు పండించి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు ఏవో వెంట ఏ ఈ ఓ నరేష్ ఆయిల్ కంపెనీ అధికారి అభిలాష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## టిఎన్జీఓ భవన్ లో డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

భారత రాజ్యాంగ సృష్టి కర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా టిఎన్జీఓల సంఘ భవనం లో జిల్లా అద్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మరియు నాయకులు అంబేద్కర్ గారి చిత్రపఠానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యావంతులు, జాతీయ న్యాయవాది, రాజకీయ వేత్త, భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డా. బిఆర్. అంబేద్కర్ గారి జీవితం మనందరికీ మార్గదర్శకమని, ఆయన యొక్క ఆశయాలను మనందరం కొనసాగించాలని, ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలని, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఒ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర,,రవిందర్, రాజశేఖర్, రాములు, విశ్వనాథం, రాజేశం, సుగుణాకర్,మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, కుమారస్వామి, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, రాధ, శ్రీకాంత్, లక్ష్మినారాయణ, భేగ్, నజీమొద్దీన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, వేణు, ముజాహిద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల పద్మనాయక కళ్యాణం మండపం నుండి నిరసన వ్యక్తం చేస్తూ సంఘ సభ్యులు ర్యాలీగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ అహంకార ధోరణితో ఎమ్మెల్యే శంకర్ వెలమ సామాజిక వర్గాన్ని దూషించడం సమంజసం కాదని బాధ్యతతో కూడిన పదవిలో ఉన్న ఎమ్మెల్యే ఇలా మాట్లాడడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాగర్ రావు, సెక్రెటరీ దన్నపనేని వేణుగోపాలరావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు తో పాటు కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పతనమైన పత్తి ధర

మొదటి పేజి తరువాయి..

ప్రతి ఏటా సాగు ఎకరాలు పెరుగుతున్నాయి. కానీ అమ్మే సమయం వచ్చేసరికి ఎన్నో అవాంతరాలు రైతులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 లక్షల 35వేల 314 ఎకరాల లో సాగు చేశారు. నిరంతరము కష్టపడి పత్తి సాగు చేసి దిగుబడి రాగానే అమ్ముకునేందుకు ప్రయత్నించగా మద్దతు ధర లభించకపోవడంతో తెల్ల బంగారాన్ని ఇళ్లలోనే నిల్వ ఉంచారు. ధర వచ్చినప్పుడు అమ్మేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు పత్తిని ఇళ్లలో నిల్వ ఉంచే పరిస్థితి నెలకొంది. పత్తి కొనుగోలు కేంద్రాల్లో కేవలము 35 నుంచి 40 శాతం మేరకు మాత్రమే పత్తిని విక్రయించినట్లు తెలుస్తుంది. మధ్య దళారీలు కూడా తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు మాత్రం అమ్మేందుకు ముందుకు రావడం లేదు. అవసరమైతే ఇళ్లలోనే నిల్వ ఉంచేందుకు సిద్ధపడ్డారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అధికారులు పెడుతున్న కొర్రీలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. మద్దతు ధర క్వింటాలుకు 7,300 రూపాయలని ప్రకటించగా తేమ ఉందంటూ 6000 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు వెనకడుగు వేస్తున్నారు. రైతులకు మద్దతు ధర దక్కేలా ప్రయత్నిస్తున్నామని అధికారులు అంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. గతంలో క్వింటాల్ పత్తికి 9 వేలు ధర పలికింది. ప్రస్తుతం ప్రకటించిన మద్దతు ధర రాకపోగా తేమ తక్కువగా ఉందని మరింత తగ్గించి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించడంతో రైతులు అమ్మేందుకు ముందుకు రావడం లేదు. పెట్టుబడులు పెరిగి ధరలు తగ్గడం రైతులపై తీరని భారం పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాల్లో సైతం పత్తి సాగు చేశారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద కూడా పత్తి సాగు చేశారు. ఈసారి అధిక వర్షాలు కురిసినప్పటికీ రైతులు పత్తి దిగుబడి విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు. అయినప్పటికీ ప్రతి బంధకాలు ఏర్పడడంతో నష్టపోక తప్పడం లేదు. ఈ వానాకాలం వరి సాగుచేసిన రైతుల పరిస్థితి కూడా అదే విధంగా తయారయింది. 17 తేమ ఉండాలని సూచించడంతో మధ్య దళారీలకు వరి ధాన్యాన్ని అమ్ముకొక తప్పలేదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుల రాకపోవడంతో వరి రైతులు కూడా నష్టపోయారు. ఈ వాన కాలంలో వరి, పత్తి సాగు చేసిన రైతులు భారీగా నష్టపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు.

## టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా నూతన అద్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా మిర్యాల నాగేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మారం జగదీశ్వర్ గారి ఆదేశానుసారం నాంపల్లి హైదరాబాదులో ని కేంద్ర సంఘం కార్యాలయంలో జగిత్యాల జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అద్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా శ్రీ మిర్యాల నాగేందర్ రెడ్డి గారిని కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా కోఆప్షన్ ద్వారా ఎన్నుకోవటం జరిగినది. జిల్లా సహ అద్యక్షులు గా ఉన్న శ్రీ అమరేందర్ రెడ్డి గారిని జిల్లా కార్యదర్శి గా మరియు మెటుపల్లి యూనిట్ అద్యక్షులు యం.డి.మహమూద్ గారిని జిల్లా సహాధ్యక్షులు గా కోఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారు మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటుందని జిల్లాలోని ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షునిగా పనిచేసి తహసీల్దార్ గా పదోన్నతి పొందిన శ్రీ భోగ శశిధర్ గారిని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, ఉమాపతి, రాజేందర్, రాములు, రాజేశం, మమత, శైలజ, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్ స్వామి, కుమారస్వామి, సంపత్, భువనేశ్వర్, ప్రమోద్ కుమార్, వెంకట్ పవన్, సునీత్, హరిప్రసాద్, శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి,డిసెంబర్06 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునట్లు చందుర్తి సెస్ ఎ ఈ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి33కే వీ ఫీడర్ మరమ్మతులు ఉన్నందున మల్యాల సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల, చేరువు కుంటపల్లి గ్రామాల్లో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగునని వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడు అంబేద్కర్

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుభారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ, వర్థంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఐ.ఏ.ఎస్. డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాంకరణ చేసి ఘనమైన నివాళి అర్పించినారు. ఇట్టిసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం నిర్మాత, సమ సమానత్వం కొరకు పోరాడిన మహానుభావుడని, అయన ఆలోచన భావనలు, సిద్ధాంతాలు అందరు కలిసి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిమీద ఉన్నదని తెలియజేసినారు. అందరు కూడా ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించినారు. డా.బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తిని, ఆదర్శాలను అధ్యయనం చేస్తూ, సంఘటితంగా ప్రజలందరూ కలిసి పనిచేస్తే అన్ని రంగాలలో ఏదైనా సాధించగలమని అదేవిధంగా జిల్లా అధికార యంత్రాగం రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన అవకాశాలను అందించడ ములో కృషి చేయాలని సూచించడం



జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బి. ఎస్. లత గారు, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి శ్రీ కె. రాజ్ కుమార్ గారు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ హన్మంతరావు గారు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డబ్బా లో మూడు ఇళ్లలో చోరీ

**- 10 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ**

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండలంలోని డబ్బా గ్రామంలో మూడు ఇళ్ళల్లో దొంగలు పడి బీభత్సాన్ని సృష్టించారు. విషయం తెలుసుకున్న పోలీసులు దొంగతనాలు జరిగిన ఇండ్లను పరిశీలించి దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డబ్బా గ్రామానికి చెందిన సుద్దవేని సుమలత ఉంటున్న ఇంటికి తాళం వేసి మెట్ పల్లి లో ఉంటున్న ఇంటికి వెళ్ళింది. శుక్రవారం ఉదయం పక్కనే ఉన్న తన అత్త సుధావేని లక్ష్మి ఫోన్ చేసి ఇంటి వేసిన తాళం పగలగొట్టబడి ఉన్నదని తలుపులు తెరిచి ఉన్నాయని తెలుపగా వెంటనే సుమలత మెట్ పల్లి నుంచి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. బీరువాలో ఉన్న 10 గ్రాముల బంగారు ఆభరణాలు కూడా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అలాగే రాసూరు గంగాధర్ ఇంట్లో బీరువా పగలగొట్టి 5000 రూపాయలు ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన జరుపుల కిష్టయ్య ఇంటి తాళాలు కూడా పగులగొట్టి నారు కానీ ఇంట్లో నుంచి ఏమి పోలేవని పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసుకుని వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ను తెప్పించి ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ డాగ్ ను తెప్పించి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయునికి గోల్డెన్ స్టార్ అవార్డు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర నుండి జగిత్యాల జిల్లా మెట్టుపల్లి కి చెందిన హింది స్కూల్ అసిస్టెంట్ , రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, అల్లకట్టు సత్యనారాయణ కు వివిధ సేవలకు గాను 2024 సంవత్సరం యొక్క గోల్డెన్ స్టార్ అవార్డు ను గోల్డెన్ ఏరా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ వారు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## కుటుంబ సర్వే నమోదు

# సక్రమంగా చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**మెట్ పెల్లి,ప్రభాతవార్త:**



సమగ్ర కుటుంబ సర్వే వివరాలు కంప్యూటర్ లో తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.మెట్ పల్లి, మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే డాటాను, ఆన్లైన్ నమోదు చేసిన డేటాను కలెక్టర్ పరిశీలించారు. వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్,మెట్ పల్లి, మల్లాపూర్ ఎంపీడీవో లు రామకృష్ణ,జగదీష్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నియంత్రణ పై ఎస్పి అఖిల్ మహాజన్ తో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ , ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రస్తుత స్థితి గతుల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబ్ శాఖల పరిధిలోని హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, స్టడీ సర్కిల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 30 నాటికి పెండింగ్ ఉన్న మొత్తం 30 ఎస్సీ, ఎస్టీ సబ్ అట్రాసిటీ కేసుల నమోదయ్యాయని, వీటిపై కేసుల వారిగా వారం రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను అధికారులను ఆదేశించారు. 2016 నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల జిల్లాలో మొత్తం 8 మర్డర్లు, 4 రేప్ కేసులు, 486 అట్రాసిటీ మొత్తం 498 ఎస్సీ , ఎస్టీ కేసుల ఫిర్యాదులు రాగా 5 కోట్ల 64 లక్షల 11 వేల 250 రూపాయల పరిహారం మంజూరు చేశామని అన్నారు. మరో కోటి రూపాయల 76 లక్షల 37 వేల 500 పరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులలో సంబంధిత నేరస్తులకు శిక్ష పడే విధంగా ఆధారాలను సమర్పించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగే విధంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని కలెక్టర్ కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్న కలెక్టర్, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అందించిన సూచనలు పాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట ఉపేందర్ రెడ్డి,రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడి ఎస్సి కార్పొరేషన్ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము బాలయ్య, అజ్మీర తిరుపతి, మెట్ల దేవానంద్, కొత్తపల్లి సుధాకర్, పాసుల బాలరాజ్, ఎన్జీవో సభ్యులు ఆలువల ఈశ్వర్, దప్పుల అశోక్, సిరిగిరి రామచందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు జైలు శిక్ష

**- రూ. 2000 జరిమానా**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.... బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన మహేందర్ కు గంగాధర మండలం పిట్టలపల్లి గ్రామానికి చెందిన మమతతో 2011 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధింపులకు గురిచేస్తుండేవాడని, వేధింపులు భరించలేక 2017 సంవత్సరంలో మమత బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో మహేందర్ పై ఫిర్యాదు చేసింది. కాగా పోలీసులు మహేందర్ పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ వాధించగా సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, రాజేంద్ర ప్రసాద్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మహేందర్ కి శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సిఐ తెలిపారు.

# వంగపల్లిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో పెనుకుల రమేష్ అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందింది. వివరాల ప్రకారం.... ఎద్దు రైతు పొలంలో మేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 80 వేల రూపాయల విలువ చేసే ఎద్దును కోల్పోవడంతో రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి చెందాడు. ఈ ఘటన స్థానిక వర్గాలను కూడా ఆందోళనకు గురి చేసింది. సంఘటన గురించి స్థానిక అధికారులకు సమాచారం అందించారు. విద్యుదాఘాతం కారణాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు జరిపి రైతుకు ఎద్దు నష్టపోయినందుకు పరిహారం చెల్లించాలని కోరారు.

# మల్యాలలో ఒకరి ఇంట్లో చోరీ

**చందుర్తి,డిసెంబర్ 06 ప్రభాతవార్త:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఒకరి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పల్లికొండ సత్తవ్వ వారం క్రితం ఇంటికి తాళం వేసి సిరిసిల్లలో పెద్ద కొడుకు ఇంటికి వెళ్ళింది. శుక్రవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న భీరువ లోని రూపాయలు లక్ష వరకు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

# డ్రైవర్ అజాగ్రత్తతో కారు బోల్తా

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోమద్యం సేవించి కారు డ్రైవర్ అజాగ్రత్తతో కారు బోల్తా పడింది వివరాలు ఇలా ఉన్నాయి మద్యం మత్తులో డ్రైవర్ కారును అతివేగంగా నడిపి మండల కేంద్రంలోని మసీద్ ముందు గల కేజీఎన్ ఫంక్షన్ హాల్ వెళ్లే దారిలో ఓ ఇంటి గద్దె పైకి కారు ఎక్కడంతో బోల్తా ప డింది ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి ఎవరికీ గాయాలు కాలేదు

# అంబేద్కర్ కు ఘన నివాళి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు శుక్రవారం ఘన నివాళులర్పించారు. గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనుముల రాజేందర్. ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్. మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ లోతోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతిలు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడిచి అంబేడ్కర్ ఆశయాన్ని నిలబెట్టాలన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, అంబేడ్కర్ సంఘం, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, అంబేడ్కర్ మాల, మాదిగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో...

భారతదేశ రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు ఒడ్నాల రామరావు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీయం కొణిదల పవన్‌కళ్యాణ్, రాష్ట్ర అధిష్టానం శంకర్‌గౌడ్, మహేం దర్‌రెడ్డి, ఆర్కె నాయుడు, రాజలింగం, దామో దర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర బాధ్యులు కావ్య శిరీష ఆదేశాల మేరకు స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన సభ్యులు అనీల్, సురేష్, రంజిత్, విజయ్, సాయికృష్ణ, అభినవ్, ప్రశాంత్, శశి, రాజేందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఘన నివాళి



డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని అంబేడ్కర్ 125అడుగుల ఎత్తైన విగ్రహానికి నివాళులర్పించడానికి సిద్ధమైన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను హౌజ్ అరెస్ట్ చేయగా, ఇంట్లోనే అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

### మేడిపల్లి/ భీమారం మండలాల్లో...

మేడిపల్లి/భీమారం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్.అంబేడ్కర్ సందర్భంగా మేడిపల్లి, భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు తేలు నరేష్, బోడ మురళి, అంజయ్య, ప్రదీప్, రవి, మురళి బక్కూరి నరేష్, భీమయ్య, రాజ్‌కుమార్, నర్సయ్య, ఆనంద్, వరుణ్, సుమలత, వెంకటచారి, గంగాధర్, శంకర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పండుగగా ప్రజాపాలన విజయోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి ప్రజాపాలన విజయోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నియమించిన కోరుట్ల అసెంబ్లీ ప్రజాపాలన విజయోత్సవాల కోఆర్డినేటర్ బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మహిళా మహాలక్ష్మీ పథకం ద్వారా, ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మీ పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లులు ద్వారా లబ్దిపొందుతున్నారన్నారు. పేద ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని, గత ప్రభుత్వం బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయమన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్యాస్ సిలేండర్ రూ.5వందలు అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి మొదటి ఏడాదిలోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, 25లక్షల మంది రైతు కుటుంబాలకు రూ. 21వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, సన్నవడ్లకు రూ. 5వందల బోసన్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల నష్ట పరిహారం కింద అందిస్తున్నారని, బీఆర్ఎస్ ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థత పాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారధి సీయం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్‌రెడ్డి, కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుల్లూరి వెంకటేష్‌గౌడ్, అయిలాపూర్ ప్యాక్స్ చైర్మెన్ చింతకుంట సాయిరెడ్డిలతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌ను ఘనంగా నిర్వహించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సీయం కప్పుపై మండల పరిషత్ అభివృద్ధి రామకృష్ణ, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, మండల విద్యాధికారి నరేశంల ఆధ్వర్యంలో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, పాఠశాలల వారీగా విద్యార్థులను అథ్లెటిక్స్, వాలీబాద్, కబాడ్డీ, ఖోఖో పోటీల్లో ఆసక్తి గత క్రీడాంశంలో వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయించాలని, 10, 11, 12వ తేదిల్లో మండల స్థాయి సీయం కప్పు పోటీలు ఘనంగా నిర్వహించాలని, వ్యాయామ ఉపాధ్యాయులు చురుకైన పాత్ర పోషించాలని, గ్రామాల్లో సంబంధిత పంచాయితీ సెక్రటరీలు మైక్, టామ్ ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

## ఆటో, టాక్సీ, వ్యాన్‌ల రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, టాక్సీ, వ్యాన్ డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయాలని పలువురు కోరారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద బంద్‌కు సంబంధించిన కరపత్రాలను, వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుతారి రాములు, ఎండి.ముక్రం, గౌరవాధ్యక్షులు మహమ్మద్ మౌళానాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాలను ఖచ్చితంగా ఆటో, టాక్సీ, క్యాబ్ డైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. డిసెంబర్ 7న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా జిల్లాలోని డ్రైవర్లు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.



## కోరుట్ల వార్త



## కనుల పండువగా "ఆరట్టు" ఉత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



అయ్యప్ప మండల దీక్షలో భాగంగా శబరిమలలో నిర్వహించే "ఆరట్టు" ఉత్సవాన్ని పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తులను స్థానిక మహదేవ స్వామి దేవాలయానికి తీసుకువచ్చి కోనేరులో చక్రస్నానాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. అనంతరం స్వామివారిని రథంపై అలంకరించి పట్టణంలోని వీధుల గుండా అయ్యప్ప ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు చేపట్టిన పేటతుల్లి ఆకట్టుకుంది. ఉత్సవదాతలుగా యాదగిరి వరప్రసాద్‌రావు-ఉమారాణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రధాన, సహాయ కార్యదర్శులు తోట రాజు, కాసు క్రాంతి, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు మరిపెల్లి రవిగౌడ్, ఆడెపు శంకర్‌లతో పాటూ పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో గ్రీవెన్స్ దాఖలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని బార్కస్ మైనార్టీ బాలుర కళాశాలలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతిలపై కోరుట్ల చెందిన అబ్దుల్ ముసావీర్ సుప్రీంకోర్టులో గ్రీవెన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన మంచి ఉపాధ్యాయులతో బార్కస్ మైనార్టీ బాలు, బార్కస్ కళాశాలలో ఎంపీసీ, బీపీసీ, ఎంఈసీ, సీఈసీ విద్యార్థులకు నీట్, ఎంసెట్, క్లాట్, చార్టెడ్ అకౌంట్ విద్య కొరకు మంచి శిక్షణతో పాటూ విద్యను బోధిస్తున్నారని, కానీ గత కొన్ని రోజుల క్రితం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వల్ల విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుందన్నారు. కళాశాల విద్యార్థులకు నీట్, క్లాట్ బోధించే ఉపాధ్యాయులను బదిలీ చేస్తూ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించుతూ ఈ బార్కాస్ కళాశాలలో బదిలీ చేయడం జరిగిందని, తమ పిల్లల భవిష్యత్ పట్ల ఆందోళన చెందిన విద్యార్థుల సంరక్షణ కొరకు సుప్రీంకోర్ట్‌లో గ్రీవెన్స్ దాఖలు చేయగా, కోర్టు అంగీకరించినట్లు వివరించారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్, స్టేషనరీ పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన కందుల పూర్వీక రామ్‌రెడ్డి 12వ నెల, ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ శుక్రవారం పంపిణీ చేశారు. ఆశ్రీ సొసైటీ ఫౌండర్ ప్రపూర్ణ కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, గ్రామస్థులు సందిరెడ్డి తిరుపతి, విజయ్, భూమేష్, మహేష్, బుతిక్, ఉపాధ్యాయులు రమేష్, శశిదర్, శివప్రసాద్, రాజేశ్వర్‌రెడ్డిలతో పాటూ విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సంద ర్భంగా శుక్రవారం నివాళులు అర్పించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నవ భారత నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలు చిరస్మర ణీయమని ఒక అట్టడుగు కుటుంబంలో జన్మించి నప్పటికీ ఎన్నో వివక్షలను ఎదుర్కొని ప్రపంచం లోనే అత్యంత మేధో సంపన్నుడై భారత రాజ్యాంగాన్ని రచించి చరిత్ర లో నిలిచారు. యావత్ ప్రపంచం ఈరోజు ఫాదర్ ఆఫ్ నాలెడ్జ్ గా ఆయన్ని అభివర్ణిస్తున్నారంటే అందులో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికి జీవించే హక్కు స్వేచ్ఛ సమానత్వ ము సౌభ్రాతత్వము కల్పించేలా కృషి చేశారని, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఎనలేని కృషి చేశా రని కొనియాడారు. ఈ సందర్భంగా అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది ఘ నంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూప రింటెంట్ నర్సింగ్ రాజ్ , డిపిఓ రవీందర్ ఆరోగ్య బోధకులు కే భూమేశ్వర్, టి శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు ఏ రాజేశం , సీనియర్ అసి స్టెంట్లు ఖుతుబొద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

జగిత్యాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రోడ్డు పై వెళ్ళే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జగిత్యాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విద్యార్థులను ఉ ద్దేశించ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థుల కుటుం బసభ్యులు హెల్మెట్ ధరించాల్సిందిగా విద్యార్థులు గుర్తు చేయాల్సిందిగా సూచించారు. అదే విధంగా అందురూ విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ నిబంధన ప్రకారం కానీస వయస్సు 18 సంవత్స రాలు పూర్తయిన తరువాతే ద్విము వాహనాలను వినియోగించాలని తెలిపారు.శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ చిన్నతనం లో వాహనాలు నడిపినట్లయితే ఎదురయ్యే సమస్య లను వ్యక్తిగత ఆటంకాలను వారికి వివరించారు, స్మార్ట్ లివింగ్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా హెల్మెట్ ధరించి రోడ్డుపై వెళ్తున్న వాహన దారులకు విద్యార్థులచే పుష్పాలను అందించి వాహన దారులకు అవగాహన కల్పించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో




ఆర్డినేటర్ నాగరాజు , పాఠశాల డీన్ శ్రీ నివాస్, ఇంచార్జ్ కిరణ్ , ప్రేమరీ ఇంచార్జి స్వాతి, అకడ మిక్ కో ఆర్డినేటర్ మమత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమాజంలో మార్పు కోసమే పట్టభద్రుడు ఎమ్మెల్సీగా పోటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సమాజంలో మార్పు కోసమే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని మధనం గంగాధర్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారితో కలిసి పట్టభద్రుల మాదనం గంగాధర్ డీఎస్పీ (విఆర్ఎస్) కరీంనగర్ నిజామాబాద్ ఆదలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారితో కలిసి పట్టభద్రులతో సమన్వయం చేసుకుననీ తమ స్వభావం గురించి తెలియపరుస్తూ, సమాజంలో, వ్యవస్థలో మార్పు కొరదలచి ఉన్నతమైన డి ఎస్ పి స్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఉన్నటువంటి భిన్నమైన పరిస్థితి ఓటరు అనుసరిస్తున్న భిన్నమైన సాంప్రదాయ రీతికి భిన్నంగా తానొక వ్యక్తిగా విశ్వసించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చట్ట సభకు పంపాలని ఆశీర్వాదం కోరారు. ఇట్టి సమావేశంలో.. న్యాయవాది ఎర్ర నర్సయ్య డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీనివాస్ , ప్రముఖ వైద్యులు సంతోష్,విధాత హాస్పిటల్ మేనేజ్మెంట్ నామ్ శంకర్,పురాణం. సురేష్,కళ్లెంశ్రీను,రాజేందర్,అశోక్,నరేష్,కృష్ణ,రాజు చాలా మంది గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సుద్దు అమృతసురేందర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలవగ వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరే విధంగా, పథకాలు ప్రజలకు తెలిపే విధంగా ఒక వారధిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు జగిత్యాల ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నాయకులు భక్కషెట్టి గణేష్,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలి

### -తహశీల్దార్ జామీర్ ఎంపీడీవో గంగాధర్

సారంగాపూర్ ప్రభాత వార్త: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలని సారంగాపూర్ తాసిల్దార్ జమీర్. ఎంపీడీవో గంగాధర్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి వర్ధంతి వేడుకలను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూదూరు శోభన్ మండల నాయకులు సుధాకర్ ప్రేమానందం అప్పలస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్ర రామచంద్రారెడ్డి ,హరీష్ మహేష్ ,రాజన్న, రమేష్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పోటీ పరీక్షలతో విద్యార్థులలో ప్రతిభ వెలికి తీస్తున్నా ప్రధానోపాధ్యాయులు

### - సొంత ఖర్చులతో ప్రోత్సాహక బహుమతుల అందజేత

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలో ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ పాఠశాలలో శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయులు ఎల్.ఎఫ్ హెచ్.ఎం జూపాక సుదర్శన్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎఫ్ ఏ,1 ఎఫ్ ఏ,2 ,ఎస్ ఏ1 నిర్వహించిన పరీక్షలో అత్యధిక మార్కులు పొందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులందరికీ ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసినట్టు తెలియజేశారు. అలాగే పాఠశాలకు విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే ఉద్దేశంతో విద్యార్థులు 100 రెగ్యులర్గా బడికి వచ్చిన వారిని ప్రోత్సహించి అభినం దించి 1 నుండి 5వ తరగతి విద్యార్థులందరికీ కంపాస్ బాక్స్ లు ,ఇంగ్లీష్ డిక్షనరీలు, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్,నోట్ బుక్స్ ,పెన్నులు, మరియు కలర్స్ స్కెచ్ లు, విద్యార్థులకు ప్రోత్సాకరమైన బహుమతులను ఇచ్చి అభినం దించరు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సము ద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం రమాదేవి ,బోగ నాగరాణి, బి .స్వరూప , బి లలిత మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఆరట్టు ఉత్సవం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవాన్ని శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు.. అయ్యప్ప ఆలయం నుంచి పురవీధుల గుండా ఉత్సవ మూర్తిని వైభవంగా ఊరేగింపు తీసుకువచ్చి పెద్ద చెరువులో అభిషేకం, చక్రస్నానం నిర్వహించారు.. శోభ యాత్రలో ఒగ్గుడోలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి... ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, ఆరట్టు ఉత్సవ దాత మిట్టపల్లి సత్యనారాయణ, గురుస్వాములు సింగని రమేష్, మచ్చ శ్రీధర్, బండి గంగాధర్, వాసం రవి కాంత్, సాంబార్ శ్రీను, చింతల అజయ్, కట్ట వెంకట నరసయ్య, పా రి పెల్లి శ్రావణ్, కైరం సత్యం, ఇల్లందుల శీను, ఎనుగందుల రాజు, కటకం శ్రీను, గుర్రాల సాయి, రాములు, బొంగోని శ్రీనివాస్ తదిత రులున్నారు

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 12 వ వార్డు ఉప్పరిపేట్ లో దాసాం జనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ పూజలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు గారు కౌన్సిలర్ నక్క జీవన్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు రమణ రావు జమాలకర్ రావు వినయ్ రావు గిరిధర్ రమేష్ బాబు బొల్లి శేఖర్ దామోదర్ రెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బీరం రాజేష్ ఆలయ కమిటీ సభ్యులు భగవంత రావు భూమా రావు విద్యాసాగర్ రావు కిషన్ రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త:



తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని సఖి కేంద్రం లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సపోర్ట్ ఏజెన్సీ నిర్వాహకులు ఏ శ్రీనివాస్.సఖి అడ్మిన్ లావణ్య, గౌతమి శ్రీవాణి సిబ్బంది పాల్గొని నివాళులర్పించినారు ఈ క్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ మహిళల నిమిత్తము హిందూ కోడ్ బిల్లు విషయమై తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినటువంటి గొప్ప వ్యక్తి అని ఇప్పుడు మహిళల కొరకు నడుస్తున్నటు వంటి ప్రతి ప్రతి స్కీము ఆర్టికల్ 51 కు అనుగుణంగా ఉంటుందని ప్రతి ఒక్కరికి దార్శినికుడు అంబేద్కర్ అని కొనియాడారు

# సమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

## -రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులు

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



సమ సమాజ నిర్మాణ దార్శనికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం కోసం చేసిన సేవలు ప్రపంచానికే ఆదర్శవంతం అని పలువురు వక్తలు కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంతో పాటు మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్ర హీంపట్నం మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, అంబేద్కర్ సంఘాల, యువజన సంఘాల, ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కు శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహానికి డిఎస్పీ రాములు, మున్సిపల్ కమిషనర్ మోహన్ లతో పాటు,టిపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మెట్పల్లి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి మెట్పల్లి కోర్ట్ సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి లు నాగేశ్వరరావు, అరుణ్ కుమార్ లు పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.



బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి వూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాములు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారాని తెలిపారు. సమాజంతో ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారని, అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకట నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి నెరేళ్ల శ్రీధర్,డివిజన్ అధ్యక్షుడు మ్యాకల తుకారం,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ రాచమల్ల సురేష్, నాయకులు గోరుమంతుల ప్రవీణ్, మ్యాకల హన్మాండ్లు,గోరుమంతుల సురేందర్, ఖుతుబ్ పాషా, అమ్ముల పవన్, మొగిలి రాజేందర్, దయ్యె రఘువీర్,బత్తుల నరేష్, లింగంపెల్లి సంజీవ్, న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాస్, రాంబాబు,వెంకటస్వామి,జెడి సుధాకర్,శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, స్రవంతి,ఒజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

భారతరత్న అవార్డు గ్రహీత, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని మండ లంలోని ఆత్మకూర్, వెల్లుల్ల,ఆత్మనగర్, జగ్గసాగర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

### మల్లాపూర్ లో...

భారతరత్న అవార్డు గ్రహీత, బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రం లో, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో ఒకరిగా పేరు గాంచిన అంబేద్కర్ ఒకే సామాజిక వర్గానికి మాత్రమే నాయకుడు కాదని యావత్ భారతదేశానికి నాయకునిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారాని అనేక డాక్టరేట్లు పొందాలని దాదాపు మూడు సంల పాటు వ్యయప్రయసాల కోర్చి ప్రపంచంలోనే అత్యంత ధృడమై రాజ్యాంగం రూపొందించారాని ఇట్టి రాజ్యాంగం ప్రకారమే పాలకులు ఎన్నుకోబడుతారాన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, నిమ్మల రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## అదృశ్యమైన మైనర్ బాలిక ఆచూకీ లభ్యం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలిక గురువారం అదృశ్యం కాగా..శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సదరు విద్యార్థిని ఆచూకీ దొరికిందని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. సిఐ కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మక్కపేట గ్రామానికి చెందిన విద్యార్థిని గురువారం మధ్యాహ్నం పాఠశాల నుంచి తప్పిపోగా.. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు విచారణ ప్రారంభించి,సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్ తో కలసి బాలిక ఆచూకీ కోసం గాలించారు.చివరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్లో ట్రాఫిక్ ఎస్ ఐ బర్ల సంజీవ్ కు ఆచూకీ దొరకగా.. సీఐ నిరంజన్ రెడ్డి నిజామాబాద్ చేరుకుని బాలిక నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏది ఏమైనా.. అదృశ్యం అయిన బాలిక ఆచూకీ లభ్యం కావడంతో తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

## పట్టణ పచ్చదనానికి కృషి

### -మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో పచ్చదనానికి ప్రజలందరి సహకారంతో కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పట్టణంలో శాస్త్రి చౌరస్తా ఫౌంటేన్లో, జాతీయ రహదారి డివైడర్ పై పూల మొక్కలను, డిజైన్ మొక్కలను నాటారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో మొక్కల ను పెంచి పచ్చదనంగా తీర్చిదిద్దుతామని,సిబ్బంది ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని, పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ, చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. పట్టణంలో పారిశ్నుధ్ధ్య విషయంలో మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



భారత ప్రజాస్వామ్య సౌధానికి రాజ్యాంగ రచనతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయం లో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ, పార్టీ రాష్ట్ర రైతు అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితమంతా సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం కోసం అంకితమై పనిచేశారు. బాబాసాహెబ్ చూపిన మార్గం కూడా మనకు మార్గదర్శనంగా నిలుస్తోంది అని ఆయనన్నారు. అంబేద్కర్ ఆకాంక్షించిన సమాజాన్ని నిర్మించడానికి ప్రతీఒక్కరం కలిసికట్టుగా పనిచేద్దామని అన్నారు. అంతకుముందు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ మాల్లో తహసిల్దార్ ప్రసాద్, తలారి ఆనంద్, జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మండల పార్టీ బాద్యులు కంతి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు రెబ్బటిమల్లయ్య యాదవ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల గంగారెడ్డి, చిట్యాల రాజేందర్, తిమ్మని గంగాధర్, కనుక లక్ష్మణ్, కనక పోషయ్య, ఒద్దె సోమేశ్, తిరుపతి, కంతి ప్రశాంత్, కళాల ప్రవీణ్, బాస లీడర్ శ్రీను, ఒద్దె చిన్ని, సిరిసిల్ల రాజేందర్, దీపక్ రాజ్., తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విభాగం "ఆఫీస్ అసిస్టెంట్ షిప్" కోర్సు విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి విద్యార్థు లకు కార్యాలయంలో ఉన్నటువంటి వివిధ విభాగాల పనితీరును గురించి వివరించారు. డిప్యూటీ తహసిల్దార్ రాజ్ మొహమ్మద్ , బి సెక్షన్ అధికారి లక్ష్మి ప్రసన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉమేష్ వివిధ రికార్డుల నిర్వహణ తీరును విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జమున,నవీన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.రెవెన్యూ విభాగం కార్యాలయ నిర్వహణకు సంబంధించి విద్యార్థులకు స్వయంగా అవగాహణ కల్పించిన తాహసిల్దార్, సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడవికి నిప్పు పెట్టడం వల్ల జీవ మనుగడకు ముప్పు

మల్లాపూర్, ప్రభాతవార్త:

అటవీ సంపదకు నిప్పు పెట్టడం వల్ల సమస్త జీవకోటి మనుగడకు పెను ముప్పు వాటిల్లుతుందని మల్లాపూర్ డిప్యూటీ రేంజ్ అధికారి బి. పద్మ తెలిపారు. మండలంలో వేంపల్లి గ్రామ శివారున లింగలరేవు పుణ్యక్షేత్ర ప్రాంతంలో గ్రామస్తులకు, రైతులకు మరియు పర్యాటకులకు అటవికు నిప్పు , దాని పర్యవసానాలు మరియు నివారణ చర్యలు గూర్చి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి మాట్లాడుతూ ఆటవికు నిప్పు వల్ల చిన్న చిన్న వృక్ష మరియు జీవ రాశులకు ప్రాణ నష్టం జరుగుతుందని, చివరకు వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది అని, క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గుతుంది తద్వారా వర్షపాతం తగ్గుతుంది అని తెలియజేశారు. ఈ కార్యమంలో మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రొడ్డ రాజు, బీట్ అధికారి ఎం.డి. ఇల్యాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ముసుగులో ప్రతిపక్షాల మీద దాడి

**-బిఆర్ఎస్ నేత మాట్ల మధు**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 6,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత మాట్ల మధు మాట్లాడుతూ ప్రజా పాలన ముసుగులో ప్రతిపక్షాల మీద సోషల్ మీడియా వేదికగా దాడి చేయడం ఏం సంస్కృతి అని అన్నారు.సోషల్ మీడియా దాడుల వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు అని తెలిపారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుడు బంజేసుకుంటే బెటర్,లేకుంటే అన్ని రికార్డులు బయట పెడతామని పేర్కొన్నారు. సిరిసిల్ల, తంగళ్ళపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చేస్తున్నారో అధినాయకత్వం తెలుసుకోవాలి అని తెలిపారు.దళిత నాయకులపై సోషల్ మీడియా లిడర్ల పై కొందరు కాంగ్రెస్ నాయకులు ఇష్టరీతిగా బెదిరింపులకు దిగుతున్నారు అని, పచ్చిబుతులు పోస్టు చేస్తూ అధికార అహంకారాన్ని చూపెడుతున్నారని వాపోయారు.ప్రజా క్షేత్రంలో గెలవని వ్యక్తులు మమ్మల్ని తిట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిస్తే సంస్కారం ఉంటుందని అన్నారు. జైల్ లకు పంపిస్తామని అంటున్నారు,ఒక్కసారి పంపి చూడండి దళితుల ప్రతాపం చూపిస్తం అని అన్నారు.మరోసారి వ్యక్తిగత దుషణలకు దిగితే ఇండ్లను ముట్టడిస్తం అని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నేతలు మాట్ల మధు,గుండు ప్రేమ్,సిలివేరి చిరంజీవి,నవీన్ రెడ్డి,కురుమ రాజయ్య,సావనపల్లి బాలయ్య, అమర్ రావ్,ఎల్లయ్య,శ్రీధర్, తిరుపతి, అప్రోజ్,జీవన్,భరత్ తదితరులు పాల్గొన్నారు..




## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, మేకల కమలాకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు జిందన్ చక్రపాణి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..... కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.

## రాజ్యాంగ నిర్మాతకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

తంగళ్ళపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ సామాజిక అసమానలతపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహానీయుడని అన్నారు. బడుగు,బలహీన,పేద వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ ఆరెపల్లి బాలు, మండల నాయకులు లింగాల భూపతి బైరినేని రాము,మునిగల రాజు,చుక్క శేఖర్,కటకం రాజశేఖర్,భరత్,ఎగుర్ల ప్రశాంత్,గుగ్గిల శ్రీకాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్ బాలసాని శ్రీనివాస్,పరశురాములు,కిషన్,హమీద్ తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రిని విమర్శించడం అర్ధరహితం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తన స్థాయిని మరిచి బి ఆర్ఎస్ నాయకుడు తోట ఆగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం అర్ధరహితమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం మండల స్థాయి కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడంతో గొంతు చించుకొని అరుస్తున్న తోట ఆగయ్య బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇంట్లో ఉన్న రేవంత్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీతులు చెప్పకుండా, స్థాయిని మరిచి మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. అడ్డగోలుగా మాట్లాడితే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలోని ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే ప్రతిపక్ష నేత సూచనలు సలహాలు ఇవ్వవలసింది పోయి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, అమలుపరుస్తున్న 6 గ్యారంటీలను జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రిపై లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వదలిచితే ప్రతిపక్ష హోదాకు న్యాయం చేయాలని అందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైద్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలో నిర్వహించిన వైట్ కోట్ క్రిమోనీ వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య విద్యార్థి జీవితంలో ప్రత్యేకమైన రోజు అన్నారు. ఎన్నో ఏళ్లుగా వైద్య వృత్తిని చేపట్టాలని కలలుగని నేడు వైట్ క్రిమోని వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు వెళ్లాలన్నారు.విద్యార్థి జీవితం మల్లి రాదనీ అన్నారు.కష్టం అయిన ఇష్టపడి చదువుతూ ముందుకు పోవాలనీ సూచించారు.తోటి విద్యార్థుల కేరింతలు నడుమ నేడు వారు వైట్ కోట్ అందుకోవడం గర్వించదగ్గ అన్నారు.వైద్య వృత్తి ద్వారా పేదలకు ఎంతో సేవ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రోత్సాహం అందించేందుకు ఇటీవల నూతనంగా కాలేజ్ లను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజారోగ్యం రాబోవు రోజుల్లో మీ చేతుల్లో ఉండనుంది.గొప్పగా పనిచేస్తూ వైద్య వృత్తికే పేరు తెచ్చే విధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ అన్నారు.రానున్న కాలంలో మీ స్థాయిలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించాలనీ సూచించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 16 నూతన నర్సింగ్ కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు.240 పైచిలుకు అంబులెన్స్ ప్రజా ఆరోగ్యం కోసం అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.రాష్ట్రంలో వైద్యం ప్రతి పేదవాడికి అందాలనే సంకల్పంతో ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, డిఎంహెచ్ఓ వసంతరావు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబే ద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మండల యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్. మాల మహానాడు నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్ .జిల్లా మాల మహానాడు నాయకులు దోశల చంద్రం. పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల రాజ్వీర్. ఎడబోయిన ప్రభాకర్. మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి. నాయకులు రాజనర్సు. దోసల వికాస్. దొసల ఉపేందర్. రాజ్ కుమార్. శనిరపు నరేష్ వర్మ. బరిగెల అభిలాష్ పిట్ల శ్రీధర్ లక్కం బాబు.రమేష్. రవి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు మహోన్నతమైనవి

**--ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మహోన్నతమైనవని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. బోయినిపల్లి మండలం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఎంతో గాను సేవలు చేసిన మహనీయుడని, భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ అని, వారిని స్ఫూర్తి గా తీసుకొని భవిష్యత్తులో విద్యార్థినీ, విద్యార్థులు, యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

## యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లా గ్రంథాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవే ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాల చైర్మన్ మాట్లాడుతూ సమాజం లో ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుందన్నారు. సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని, అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ను ,ప్రపంచ మేధావిగా గుర్తించారన్నారు. అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించడం మనందరికీ గర్వించ దగ్గ గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజ్ గ్రంథపాలకులు మాధవి, సిబ్బంది సాయిబాబా, మహేష్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు



## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

**మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి..**

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్, దేవంపల్లి, అన్నారం గ్రామాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా పివి నర్సింహారావు తెలంగాణా వెటర్నరీ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, కోరుట్ల జగిత్యాల జిల్లా, పశువైద్య, పశుసంవర్ధక శాఖ సహకారంతో పశువైద్య శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో 104 జంతువులకు గర్భ పరీక్షలు, గర్భాశయ వ్యాధుల చికిత్స, 596 మెడిసిన్ కేసులు, 03 జంతువులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.సాకారం, డా.జి.అంబిక, డా.ఎం.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ సుస్మిత, డాక్టర్ అరవింద్ రెడ్డి ,డా అభిలాష్ రెడ్డి డాక్టర్ అంబికా ఖనిజ, డాక్టర్ విశాల్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జవాన్ మోహం రెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## శంకరపట్నం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

*.శంకరపట్నం ప్రభాతవార్త:*

శంకరపట్నండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంతో పాటు తాడికల్ గద్దపాక ముత్తారం కన్నాపూర్ లో మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెస్సి కొత్తపల్లి రవి దళిత సంఘం నాయకులు భద్రయ్య శంకర్ సతీష్ సముద్రాల సంపత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ బిజెపి నాయకులు బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాస మల్ల శీను కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు




## దేవంపల్లి గురుకులంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

*మానకొండూర్. ప్రభాతవార్త:*

మానకొండూర్, మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డిసిఓ, ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసి అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది అన్నారు. చరిత్రలో అంబేద్కర్ ను ఎవరు మర్చిపోరు అన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో అందరూ పయనించాలని కోరారు. విద్యార్థులు అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత విద్య చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, పీఈటీలు శివప్రసాద్ ప్రవీణ్, గుర్రాల శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేసుకుంట బాబు, గురుకుల సీనియర్ పూర్వ విద్యార్థి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత మొగురం. రమేష్, పేరెంట్స్ మహంకాళి ప్రవీణ్ కుమార్, దాసరపు సంపత్, కారంగుల సంపత్, సంపత్ విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ గొప్ప మేధావి..

**మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్..**

*మానకొండూర్. ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావి అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు మానకొండూర్, అన్నారం, చెంజర్ల, పచ్చునూర్, గట్టు దుద్దనపల్లి, కొండపలకల, గంగిపల్లి, దేవంపల్లి, లక్ష్మీపూర్, ఊటూరు, వేగురుపల్లి, వెల్డి, లింగాపూర్, గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మండల యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్, డిసిసి కార్యదర్శి గసిగంటి సంపత్, మాజీ సర్పంచ్ సంపత్ గౌడ్, శ్యాంసోన్, రొడ్డ అంజయ్య, కనకం అశోక్, సుదర్శన్, రేడిగుంట ఆంజనేయులు, దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో ఘనంగా చండి యాగం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని, అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు..శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోక్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం జరిగిందన్నారు.నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు . ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందన్నారు.



## ఉయ్యాల... ఓ బాలిక ఊపిరి తీసింది..

**లక్ష్మీపూర్ లో .ఘటన చోటు..**

*మానకొండూర్ ప్రభాతవార్త:*

ఇంట్లో పిల్లల సరదా కోసం కట్టుకున్న ఉయ్యాల ఆడుకుంటుండగా పాప మెడకు బిగుసుకొని 14 ఏళ్ల బాలిక ప్రాణాలను పోగొట్టుకున్న సంఘటన మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం ఘటన జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సైరున్నిసా ముజఫర్ అలీ దంపతులకు కుమారుడు కూతురు ఉన్నారు. కూతురు ఆయేషా తబున్సుమ్ (14) అనే బాలిక ఇంట్లో సరదాగా ఉయ్యాలలో ఆడుతుండగా ప్రమాదవశాత్తు ఉయ్యాల మెడకు ఉరిగా పడడంతో కుటుంబ సభ్యులు చూసి తక్షణమే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే బాలిక మృతి చెందిందని తెలిపారు. మృతురాలు బాలిక ప్రమాదవశాత్తు ఉయ్యాలతో ఆడుతుండగా మృతి చెందిందని మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు మానకొండూరు పోలీసులు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి. వేడుకలు..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలను మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో అంబేద్కర్



సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని,బహుజనులు అందరూ అంబేద్కర్ ను స్ఫూర్తి గా తీసుకొని ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన వర్గాల కు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సీని యర్ నాయకులు బోయిని కొమురయ్య, మాతంగి లక్ష్మణ్, కనకం రాములు,మీసాల అంజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగన్, వంత డుపుల సంపత్,కన్నం నర్సయ్య,ఎల్కి ఆంజనేయులు,అంబాల సతీష్, కోయడ మురళి,ఖమ్మం కృష్ణ, బోయిని తిరుపతి,అలువాల శంకర్,కన్నం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెర సతీష్ ను సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..

*మానకొండూర్. ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన ముక్కెర సతీష్ మానకొండూరు మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ కు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్ర సురేష్, మండల నాయకులు బుర్ర శ్రీధర్ గౌడ్, జీడి శ్యాంసుందర్, నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు..

### ధర్మబావి నిర్మాణానికి కృషి చేస్తా..

### జగ్గయ్య పల్లి లో ఎమ్మెల్యే కవ్వంపల్లి మార్నింగ్ వాక్..

మానకొండూర్, ప్రభాతవార్త:

నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జగ్గయ్యపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్, సందర్శన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ వాడవాడల్లో తిరు గుతూ ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు సామూహిక మంచినీటి బావి (ధర్మ బావి) నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే గ్రామానికి కావల్సిన సౌకర్యాలు సమకూరుస్తానని, సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. స్మశాన వాటిక (వైకుంఠ ధామం)కు సరైన దారి లేకపోవడం అంతిమ సంస్కారాల సమయంలో ఇబ్బందులకు గురికావల్సి వస్తున్నదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టి తీసుకు రాగా, ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. అంతేకాకుండా వీవో,కులసంఘాల భవనాలు, సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, మార్కెట్ ఉపాధ్యక్షులు తిరుమలరెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కనుకం అశోక్, మండల యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్, దేవేంద్ర, మదుపు ప్రవీణ్ కుమార్, రామిడి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని , అణగారిన వర్గాల బానిస సంకెళ్లను తెంచిన యోధుడు , సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం అంబేద్కర్ దేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు.దేశ పాలనకు అంబేద్కర్ రాజ్యాంగమే బాటలు వేసిందన్నారు.వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు బిజెపి ఎంతో కృషి చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆ దిశగా విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను , స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి ఘన నివాళి అర్పించగలమన్నారు... కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన వట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 15న అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ పరీక్ష

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

శ్రీనివాస రామానుజన్ భారతదేశ గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తన, వారు చేసిన కృషి ఎనలేనిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.. శుక్రవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అమాట్2024 గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు అమాట్ (అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్ )పేరుతో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ పరీక్షను ఈనెల 15 తెలంగాణ వ్యాప్తంగా అల్ఫోర్స్ పాఠశాలల్లో, కళాశాలల్లో నిర్వహించడానికి అన్ని సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష 5 నుంచి,పదవ తరగతి సీబీఎస్ఈ, స్టేట్ ఐ సి ఎస్ ఈ విద్యార్థులు హాజరు కావచ్చన్నారు.. ప్రతి తరగతిలో మొదటి 20 స్థానాలలో ఉన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 5000,3000, 2000 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు..15వ తేదీన ఉదయం 10 నుండి 11 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు.. ప్రతి సరియైన జవాబుకు నాలుగు మార్కులని , తప్పు జవాబుకు మైనస్ ఒక మార్కు ఉంటుందని చెప్పారు. ఆసక్తి గలవారు ఈనెల 12లోగా పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు .మరిన్ని వివరాలకు 92469 34441,92469 34456 , 9398230614 నందు సంప్రదించాలన్నారు.. విజేతలందరికీ ఈనెల 22వ రామానుజన్ జయంతోత్సవాలలో, జాతీయ గణిత దినోత్స వాల్లో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఏసీపీ గోపతి నరేందర్

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

కరీంనగర్ కమీషనరేట్ టౌన్ డివిజన్ లో ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా రాత్రి సమయాల్లో రోడ్లు , జంక్షన్ ల వద్ద నిద్రిస్తున్న నిరాశ్రయులని గుర్తించి అనుమానాస్పదంగా తిరిగే వారిని పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీ చేశామన్నారు. వారిని మున్సిపాలిటీ పునరావాస కేంద్రాలకు తరలించామని శుక్రవారం తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో దాదాపు 40 మందిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించామని వెల్లడి ంచారు. ఈ డ్రైవ్ లో కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఘనంగా 78వ హోంగార్డ్స్ రైసింగ్ డే

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:

హోంగార్డ్ ల సేవలను గుర్తు చేసుకునేందుకు, ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా డిసెంబర్ 6వ తేదీన హోం గార్డ్స్ రైసింగ్ డే ని జరుపుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.శుక్రవారం కరీంనగర్ కమీషనరేట్ లో హోం గార్డ్స్ రైసింగ్ డే




కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలోని అన్నీ విభాగాల్లో హోంగార్డులు సేవలు అందిస్తున్నారన్నారు. కరీంనగర్ కమీషనరేట్ లో ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ , ట్రాఫిక్ , శాంతి భద్రతల విధులు, నైట్ పెట్రోలింగ్ లతో పాటు కమీషనరేట్ లో దాదాపు హోం గార్డులు పనిచేయని విభాగం లేదన్నారు.



గడిచిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో కూడా వారికి కేటాయించబడిన విధులు చాలా అద్భుతంగా నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. యూనిఫామ్ ధరించాక అందరం సమానమని , క్షేత్ర స్థాయిలో హోంగార్డ్ లే ఎక్కువ ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కమీషనరేట్ వ్యాప్తంగా వారికి కేటాయించబడిన విధుల్లో ప్రతిభ కనబరచిన 15 మంది హోంగార్డులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేసి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫొరేబి, అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్స్పెక్టర్లు మోడెం సురేష్ (హోం గార్డ్స్), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), అధికారులు ,హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి మల్ల యోధుల సేవ సంఘం కరీంనగర్ లోని గోదాంగడ్డ, సప్తగిరి కాలనీ, శ్రీనగర్ కాలనీ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంద రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కాడే మధుసూదన్ , మరెల్లి రమేష్, శంభోజీ హన్మాంతరాజు, తుమ్మ శంకర్,ఇరుకుల అరుణ్ కుమార్,సంద కొండయ్య,గంట చంద్రమౌళి, గొల్లపల్లి కొమురయ్య, కొరివి తిరుపతి, దాసరి రాజేష్, నల్లాల పోచయ్య,భూదిద రవి కిరణ్, ర్యకం ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు...



# అన్నంలో విషం ఇచ్చి స్పృహకోల్పోయాక ఎన్‌కౌంటర్ చేసారు

## ఈ నెల 9న రాష్ట్ర బంద్ పాటించండి.. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

నవంబర్ 30వ తేది రాత్రి విప్లవద్రోహి ఇచ్చిన సమాచారంతో, మొలుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం, చెల్పాక గ్రామపంచాయితీ అడవుల్లోని పోల్‌కంప వాగు వద్ద గ్రేహౌండ్స్ బలగాలకు, ఏడుగురు విప్లవకారులకు అన్నంలో విషం ఇచ్చి, అతి కీరతకంగా చంపారు అంటూ భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిది జగన్ గురువారం రాత్రి పొద్దుపోయక విలేకరులకు పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. 30వ తేది రాత్రి మావోయిస్టు దళం చెల్పాక పంచాయితీలో ఉన్న, ఒక వలస ఆదివాసీ గ్రామస్తున్ని కలిసి నమ్మినవ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటు చేయమని, మావోయిస్టు దళం విజ్ఞప్తి చేయగా, అప్పటికే ముందుగానే పోలీసులకు, అప్రోవర్‌గా మారిన ఇన్‌ఫార్మర్

ద్వారా భోజనంలో విషం పెట్టి, దళంలోని సభ్యులు స్పృహా కోల్పోయేలాగా చేసారని లేఖలో జగన్ పేర్కొన్నారు. స్పృహా కోల్పోయిన కామ్రేడ్స్‌ను పోలీసులు పట్టుకుని, చిత్రహింసలు పెట్టి, తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో అతి సమీపం నుండి ఏడుగురు మావోయిస్టులను కాల్చి చంపారని, మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. శత్రువు మోసపూరిత పథకంలో చిక్కిన విప్లవకారులు తమ అమూల్యామెన కామ్రేడ్స్ కుర్సం మంగు అలియాస్ పాపన్న, భద్రు (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు) ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు అలియాస్ కోటి ( జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ సభ్యుడు ) ముచాకి అందాల్ అలియాస్ కర్ణాకర్ ( ఇల్లందు-నర్సంపేట కమిటీ సభ్యుడు), ముచాకి భూమే అలియాస్ జమున (ఏరియా కమిటీ ) సభ్యురాలు, పూనెం చోటు అలియాస్ కిషోర్ (రిజనల్ కంపెనీ-రెండోవ మొదటి ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యుడు), కర్టం కమాల్ (రీజనల్ కంపెనీ -2 లోని రెండోవ ప్లాటూన్ సభ్యుడు, కామ్రెడ్ జైసింగ్ (ఎటూర్ నాగారం - మహాదేవపూర్ ఏరియా దళం సభ్యుడు ) విప్లవ ద్రోహులు ఇచ్చిన సమాచారంతో ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరులకు, పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు **అర్పిస్తున్నట్లు జగన్ తన ప్రకటనలో తెలిపారు.**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన పాశవిక హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తూ, డిసెంబర్ 9న సోమవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు నేత జగన్ లేఖలో పేర్కొన్నారు. యావత్తు పీడిత ప్రజలు ప్రజాస్వామిక వాదులు, విద్యాలయాలు, ఇతర, తదితర వ్యాపారసంస్థలు బంద్‌ను పాటించి, జయప్రదం చేయాలని జగన్ తన లేఖలో కోరారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి బాధ్యత వహించాలని, ఘటనపై న్యాయ విచారణ జరిపి, బాధ్యులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేట్లకు అత్యంత విశ్వాసంగా కొమ్ముకాస్తుందని, వారి లాభాల కోసమే దోపిడి విధానాలను అమలు చేస్తుందని, అందులో భాగంగానే ప్రజావ్యతిరేక విధానాలకు అడ్డంకిగా మారిన, ప్రజా ఉద్యమాలను అనిచివేయడానికి ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని , పార్టీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, కేంద్ర ప్రభుత్వం కనుసెన్నల్లో అపరేషన్ కగార్‌ను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని జగన్ తన లేఖలో ఆరోపించారు. దామెరతోగు, రఘునాథపాలెం, పోలుకమ్మ వాగు వంటి వరుస ఎన్‌కౌంటర్‌ల పేరుతో హత్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న పాశవిక దాడులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని, మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తన లేఖలో లేఖలో వివరించారు.




# హిందూ దేవాలయాలను రక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

## -- బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి

*కమలాపూర్, ప్రభాత వార్త:*



హిందూ దేవాలయాలను రక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం చెందిందని బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని మడలేశ్వర ఆలయాన్ని బిజెపి నేత కట్కూరి అశోక్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు దేవతా విగ్రహాలను ధ్వంసం చేశారు. అశోక్ రెడ్డి స్థానిక హిందూ భక్తులతో మాట్లాడి ఘటన పై సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ మడలేశ్వర ఆలయంలో రాత్రి దుండగులు విగ్రహాలను శిరచ్ఛేదనం చేసి ఎక్కడికి అక్కడ విరగొట్టిన దృశ్యాలు కనబడ్డాయని, ఈ విధ్వంసం సాధారణ దొంగల పనే కాదని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నమని అనుమానం వ్యక్తం చేశారు. శనిగరం గ్రామంలో గత నెల రోజుల క్రితం శ్రీ రాములవారి దేవాలయంలో పంచలోహ విగ్రహాలను దొంగలించారని, అదే విధంగా వేణుగోపాలస్వామి ఆలయంలో పట్టు వస్త్రాలను దొంగలించారని పేర్కొన్నారు. అంబాల గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయం కూడా గత రెండు నెలల క్రితం చోరీ జరిగిందని, ఈ విధంగా వరుస సంఘటనలు జరుగుతున్నాయి. కమలాపూర్ మండలంలో నిఘా వ్యవస్థ విఫలమైనట్లుగా ప్రజలు భావిస్తున్నారని, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి నుంచి హిందూ దేవాలయాల పై వరుస దాడులు జరుగుతున్నాయని ఆయన సూచించారు. హిందూ దేవాలయాలు, భక్తుల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. హిందూ ప్రార్ధన స్థలాలను పరిరక్షించేందుకు భక్తుల భద్రతకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లింను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్రంలోని హిందువులకు రక్షణ కల్పించాలని అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలు, భక్తుల పై దాడులు జరగకుండా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాందూరి శ్రీనివాస్, వరికోల్ రాజేందర్, గూడూరు ప్రసాద్, బండి పవన్, జునుగారి రాజేందర్, మిట్టపల్లి శరత్, తోట జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ 68వ వర్ధంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ముున్సిపల్ చైర్మన్ గందె రాధిక..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త*

: భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేదావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ అంబేద్కర్‌లో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఖాలీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గందె రాధిక మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన బాల్యంలో కుల వివక్షను ఎదుర్కొని, అ తర్వాత దాని నిర్మూలనకు కృషి చేసి, అణగారిన వర్గాల ప్రజలందరికి హక్కులు, సేచ్ఛ, మహిళ హక్కులు అనేక హక్కులను రాజ్యాంగంలో పొందుపర్చి, పేద ప్రజలకు అండగా నిలచిన మహనీయుడని, అంబేద్కర్ అశయాలను కడదాక కొనసాగించాలని చైర్ పర్సన్ గందె రాధిక ప్రజలకు పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన ప్రపంచం గర్వపడేలా రాజ్యాంగాన్ని రంచించి, లౌకిక, సామ్యవాద, ప్రజస్వామ్య బావాలను పొందుపర్చారని ఆమె అన్నారు. అంబేద్కర్ అశయాలను ప్రతినిత్యం కొనసాగించడమే ఆ మహనీయునికి అర్పించే నిజమైన నివాళులు అని రాధిక



కొనియాడారు. జమ్మికుంటలో అంబేద్కర్ చౌక్‌లో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, కమీషనర్ మహ్మద్ అయాజ్, సిఐ వరంగంటి రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, దేశిని కోటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, కొలిపాక శంకర్, గుడిపాటి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చైర్మన్ తిప్పారపు సంపత్, ఉప్పు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లూరి రాహుల్, అంబేద్కర్ సంఘాల నేతలు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, రాచపల్లి వంశీ, మహ్మద్ సజ్జు, పలువురు దళిత సంఘాల నేతలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## -- డాక్టర్ ఎస్. తిరుపతయ్య

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత కులాల, మైనారిటీల, స్త్రీల హక్కుల నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులందరూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఈ దేశాన్ని వివక్ష, అసమానతలు, హక్కుల ఉల్లంఘన లేని దేశంగా చూడాలని కలలు కన్నాడని అన్నారు. రాజ్యాంగం ద్వారా పౌరులందరికీ ప్రాథమిక హక్కులను, మైనారిటీలకు మత స్వేచ్ఛను, అణగారిన కులాల ప్రజలకు రాజకీయ, విద్యా, ఉద్యోగపరమైన రిజర్వేషన్లను అందించడంలో అంబేద్కర్ కీలక భాగస్వామిగా ఉన్నారని గుర్తు చేశారు. మహిళలను హిందూకోడ్ బిల్లు ద్వారా సాంప్రదాయ అర్ధ బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేయాలని కలలు కన్నారని, దేశంలో అసమానతలు, అణచివేతలు అంతమొందటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పడ్డ ఆరాటం చాలా గొప్పదని, వారి జీవితం నిరంతర స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. అచ్యుత్ కుమార్, సభ్యులు మారముల్ల కిరణ్, చైతన్య, సదానందం, సమ్మయ్య, కొత్తూరి కుమార్ తదితరులు ఉన్నారు.

**మోత్కులగూడెం చౌరస్తా వద్ద....**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన



సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, దళిత నాయకులు పర్లపెల్లి నాగరాజు, మైనారిటీ నాయకులు మొహమ్మద్ సజ్జూ, పాతకాల సంపత్, మండల నాయకులు కవంపల్లి నవీన్, పాతకాల ప్రవీణ్, రాచపల్లి శ్రీనివాస్, శనిగరపు మహేష్, పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి అంబేద్కర్

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త: బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ భారత దేశంలో సమ సమాజ స్థాపన కోసం, సమా నత్వం కోసం ఆయన చేసిన కృషి ఎన లేనిదని అన్నారు. . భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అంటరా నితనం రూపుమాప డానికి కృషి చేసిన మొట్ట మొదటి వ్యక్తి అని, అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుక వచ్చిన మహా మేధావి అని కొని యాడారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ లు గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్,మాజీ జెడ్పిటిసి లు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి శ్రీరాంపూర్ తాహసిల్దార్ ఎండి వకీల్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, అంబేద్కర్ ఆల్ ఇండియా యువజన సంఘం మండల అధ్యక్షులు జూపక ఉమామ హేశ్వర్,నాయకులు పాల రాజేశం, మాదాసి సతీష్,అంబేద్కర్ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన హరిపురం గ్రామస్తులు

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలం, హరిపురం గ్రామంలో వివిధ శుభాకార్యములుకు విచ్చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి చింతకుంట విజయరామణారావు, కాంగ్రెస్ సినియర్ నాయకులు ఎదవెల్లి విజయపాల్ రెడ్డ్ ఇంటికి వచ్చిన సందర్బంగా పెద్దపెల్లి ౖ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఇద్దరు కలిసి పలు అభివృద్ధి పనులనులు హరిపురం నుండి కనగర్తి వరకు రోడ్ మంజూరు చేసినందుకు మా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా దానితో పాటు రెండు లింకు రోడ్లు మకోటి రాజయ్య బావి నుండి పిట్టాలెల్లయ్య పల్లె వరకు, మరియు మకోటి రాజయ్య బావి నుండి గోపు తిరుపతి రెడ్డి పొలం వరకు మంజూరు ఇవ్వాలని ఎమ్మెల్యేకు విపత్రం అందజేశారు ఇట్టి విషయం పై ౖ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో అంమ్ముల బిక్షపతి, గాజుల శివశంకర్, గంధం శ్రీనివాస్, అటెపల్లి రవి, మద్దెల గట్టు యాదవ్, తుమ్మల బాపు, గుండేటి కొమురయ్య, అసరి పెద్ద ఎర్రయ్య, మారావేణి రామస్వామి, కాసారపు ఐలయ్య, గుండేటి కానుకయ్య, తుమ్మల కొండయ్య తుమ్మల సురేష్, మకోటి లక్ష్మయ్య గడ్డం బన్నీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి

ప్రభాతవార్త ఎలిగేడు:



ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని సమగ్ర శిక్షణ ఏఎంఓ షేక్ అన్నారు శుక్రవారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సముదాయ సమావేశాన్ని నిర్వహించారు తెలుగు ఆంగ్లం గణితం పాఠ్యాంశాలపై బోధన సోపానాల పై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావు సిఆర్పి లక్ష్మీనారాయణ ఎలిగేడు సుల్తానాబాద్ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

ఓదెల ప్రభాతవార్త:



అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఓదెల మండలంలోని హరిపురం , పోత్కపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించినారు పోత్కపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఐలయ్యయాదవ్ మాట్లాడుతూ ఆర్టికల్ 3 రాజ్యాంగంలో వ్రాయటం వలన తెలంగాణ సాధించుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు శనిగరపు రమేష్ ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ పల్లె ఓదెలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు శ్రీనివాస్, గాజుల శివశంకర్, అసరి ఎర్రయ్య, అసరి రాయకొంరయ్య, గుండేటి కొమురయ్య, కాసారపు ఐలయ్య, తుమ్మల బాపు, బొమ్మ రాజయ్య, జంగం కొమురయ్య, తోట్ల రాయకొంరయ్య, అటెపల్లి బుచ్చయ్య, తుమ్మల సదయ్య, గడ్డం గణేష్, గుండేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## 19న హైదరాబాద్ లో మాదిగల మహాగర్జన

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



ఈనెల 19న హైదారాబాద్ లో మాదిగల మహగర్జన నిర్వహిం చనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క నవీన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. మహాగర్జన సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కొత్తపల్లి దుర్గాప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు, జిల్లా కోశాధికారి, మంథని ఇంచార్జి కొయ్యల మొండి, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి మల్లేష్, నాయకులు కాంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ పోలీస్

గోదావరిఖని,డిసెంబర్6 ప్రభాతవార్త:





గోదావరిఖని వన్టౌన్ పరిధిలో యాక్సిడెంట్లు నిర్మూలించడమే కోసం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు నడుం బిగించారు ముఖ్యంగా రాజువు రహదారి పైన జరుగుతున్న రోడ్ యాక్సిడెంట్ లను కంట్రోల్ చేయడం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది ముఖ్యంగా లైటింగ్ స్పీడ్ బ్రేకర్ స్టాపర్స్ సిగ్నల్స్ రేడియం స్టిక్కర్స్ ఏర్పాట్లు చేపట్టారు ఇందులో భాగంగా ఈరోజు గోదావరిఖని బస్టాండ్ నుండి మంతిన్ పోయే రూట్ లో మిలినీయం కోటర్స్ దగ్గర ఉన్న జంక్షన్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్ స్టాపర్స్ లైటింగ్ ఏర్పాటు చేసినారు సహకరించిన హెచ్ కె ఆర్ వారికి వన్ టౌన్ ఇంద్ర సేనా రెడ్డి అభినందించారు

# పెద్దపల్లి వార్త

## పోలీస్ నిర్బంధాలతో ఎఫ్ఐఆర్లతో గురుకుల బాట కార్యక్రమాన్ని ఆపలేరు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పోలీసు నిర్బంధాలతో ఎఫ్ఐఆర్ లతో బడిబాట కార్యక్రమాన్ని ఆపలేరని గురుకులాల ఇంచార్జి చుక్కల శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ అన్నారు. గురుకుల బడిబాట కార్యక్రమం లో భాగం గా సుల్తానాబాద్ పట్టణంలోఎస్సి బాలుర వసతి గృహానికి చేరుకోగానే స్థానిక ఎస్సై తన సిబ్బందితో వచ్చి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ చుక్క శ్రీని వాస్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోలు శివకుమార్ , సుల్తానా బాద్ బి ఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు అయిత సాయి, ఎస్సార్ కళాశాల బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు నాయిని అన్వేష్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిసార్లు అరెస్టులు చేసిన రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలలోని సమస్యను పరి ష్కరించే అంతవరకు గురుకుల బాట కార్యక్రమం ఆగదని అన్నారు.

## స్వగ్రామం రానాపూర్ కు బయలుదేరిన మావోయిస్టు మల్లయ్య మృతదేహం

పెద్దపల్లి ప్రభాతవార్త:



ఆదివారం ములుగు జిల్లా ఏటూరు నాగారం అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య మృతదేహాన్ని శుక్రవారం పోలీస్లు బంధువులకు అప్పగించారు. ఎన్కౌ ంటర్పై అనుమానాలు ఉన్నాయంటూ మృ తుని భార్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా విచారణ చేపట్టిన కోర్టు ఎన్కౌంటర్లో మృతి చెందిన మిగతా ఆరుగురి మృతదేహాలను వారి బంధువులకు అప్పగించి మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని ఆదేశాలు జారీ చేయగా శుక్రవారం హైకోర్టు లో విచారణ ముగిసిన తరువాత మల్లయ్య మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించాలని డెడ్ బాడీ తీసుకుపోయే ముందు ఫొటోస్, వీడియోస్ తీసుకునేందుకు మృతుని భార్య, ఆమె తరఫున లాయర్ కు అనుమతి ఇవ్వాలని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి మృతదేహాన్ని తీసుకొని బంధువులు మృతుడి స్వగ్రామం రానాపూర్ కు బయలుదేరారు.

## ప్రభుత్వ కళాశాలలో తల్లిదండ్రులతో సమావేశం



సుల్తానాబాద్ ప్రభాతవార్త: సుల్తానాబాద్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన తల్లిదండ్రుల తో సమావేశాన్ని నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షల వరకు రప్పించి, ఉత్తమ ఫలితాలు సాధించడములో తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క ప్రగతి, హాజరు, ప్రవర్తన, కళాశాల అభివృద్ధి వివిధ అం శాల మీద చర్చించారు. ఈ సమావేశానికి శీలం శంకర్ ఎంపీటీసీ, సీని యర్ అధ్యాపకులు శ్రీధర్, తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశ సాధన కోసం కృషి చేయాలని చొప్ప దండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ, మండల,అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కదారి గంగారాజు ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించగా ఆయన పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి అనం తరం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చివర రోజుల్లో జరిగిన ముఖ్య సంఘటనలలో 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధము స్వీకరించారని తెలిపారు నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక, వారంతా బౌద్ధులు గనుక,తాను బౌద్ధం స్వీక రించడానికి నాగపూర్ ఎన్నుకున్నానని ఆయన ప్రకటించినట్లు పేర్కొన్నారు నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక వారి ప్రాముఖ్యం తగ్గించడానికి తాను ఆ పట్టణాన్ని ఎన్నుకోలేదని వివరణ ఇచ్చారు. అయితే ఆ తరువాత 52 రోజులకే డిసెంబర్ 6 రోజున అంబేద్కర్ గారు కన్నుమూశారు ఆయన మరణము వెనుక ఒక కుట్ర ఉంది అని ఆయన



మరణించిన నాటి నుండి నేటిదాకా ఆరోపణ ఉందన్నారు. ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం గాని, ఇటు ఆరోపణలు ఎదుర్కొన్న వర్గాలు గాని ఆధారాలు, వివరణలు ప్రజల ముందు పెట్ట లేదని తెలిపారు ఆ రోజుల్లో జీవించి ఉన్న ఈవీఆర్ పెరియార్ తన వార్త పత్రిక విడుదలైలో డాక్టర్ అంబేద్కర్ చనిపోయారని అకస్మాత్తుగా ప్రకటించడం, వెనుక ఏదో కుట్ర ఉందని నాకు అనిపిస్తుంది అని నేను బలంగా నమ్ము తున్నాను అంటూ చాలా వివరంగా రాశారు. తన తండ్రికి విషమిచ్చి తెలియకుండా చంపేశారని స్వయన అంబేద్కర్ కుమారుడు యశ్వంత్‌ఒక అభిప్రాయం వెలిబుచ్చాడు అని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, తహసీల్దార్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్, ఎంపీడీవో వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్స్ కొట్టే అశోక్, చేపూరి హేమ సత్య నారాయణ, పెరు మండ్ల మానస గంగయ్య, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కదారి గంగరాజు, సెక్రటరీ అరవింద్, మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్, మాజీ ఎంపీటీసీ లు తోడేటి రత్నం, వడ్లూరి లచ్చయ్య, బత్తుల లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, నిజనపురం చందు, మాజీ సర్పంచులు తోడేటి డేవిడ్, మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, గాదం రాజా మల్లయ్య, కల్లెపెల్లి కనకయ్య , కదారి రాజ లింగం, దినకర్, నర్సింగరావు, కదారి శంకర్, ప్రభాకర్, చంద్రయ్య,వడ్లురి నరేష్, స్వరూప, రజాక్, జహంగీర్, అజయ్,నవీన్,క్రాంతి, శ్రీకాంత్, భీమరాజు, హరీష్, నరేష్,అనిల్, హరీష్, అభిషేక్, రాజశేఖర్, బాబు, సాయి, శ్రీనివాస్, విద్యాసాగర్ మరియు అంబేద్కర్ సంఘం యువకులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సత్తా చూపుదాం

మల్యాల/ప్రభాతవార్త


యువజన కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నూతన కమిటీల ఎన్నికల లో మల్యాల మండలం నాయకులు జిల్లా, నియోజకవర్గ ,మండలస్థాయి లో పదవులు లభించడం ఇదే ఉత్తేజాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి యూత్ కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడుతూ సత్తా చాటుదామని నూతనంగా ఎన్నికైన చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెలమ కృష్ణారెడ్డి అన్నారు, శుక్రవారం మల్యాల లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నికైన శనిగరపు తిరుపతి, నియోజకవర్గం జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన శ్రీ కోటి శ్రీకాంత్, మండల యూత్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నాగులపేట సంజీవ్ లు విలేకరులతో మాట్లాడారు, ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షునిగా మండలానికి చెందిన ముత్యపు శంకర్ ఎన్నికయ్యారని, తమ ఎన్నికకు సహకరించిన



మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు పార్టీ కార్యకర్తలకు యూత్ కి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు, ఆన్లైన్ లో నిర్వహించిన ఎన్నికల్లో సత్తా చూపిన విధంగానే రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే 30 యూత్ కి అవకాశం కల్పిస్తామని పేర్కొనడం వల్ల ఎన్నికల్లో తమ సత్తా చూపుదామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలమ లక్ష్మారెడ్డి, భోగరాజ లింగం, కటకం వినయ్, కట్కూరి ప్రశాంత్, సాయినాథ్ నివాస్ రఫీక్ పాల్గొన్నారు,

## వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శశికళ దంపతుల కనిష్ట పుత్రిక సుప్రియ అలియాస్ విష్ణు ప్రియ తో హైదరాబాదుకు చెందిన తౌటమ్ నవీన్ కుమార్ తో వివాహం జరగగా చొప్పదండిశాసనసభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు వారు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కొట్టే అశోక్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ జిల్లా కిసాన్ అధ్యక్షులు పురం రాజేశం మావురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ మునగాల చందు ట్రస్మా అధ్యక్షులు గుర్రమానందరెడ్డి పుల్యాల లక్ష్మారెడ్డి కరస్పాండెంట్లు నాగోతు వినోద్ కుమార్ కదారి రవి కుమార్ నాగరాజు కూర్మాచలం రత్నాకర్ ఒ డ్నాల స్వప్న పాల్గొన్నారు

## పెళ్లి పందిరిలో దేవుళ్ళ పక్కన అమ్మ ఫోటో

### జన్మనిచ్చిన తల్లిని మర్చి పోలేని పెళ్లి కుమారుడు

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి ఇందులో విశేషం ఏమిటంటే పెళ్లి పందిరిలో ఉండే దేవుళ్ళ పక్కన ఒక ఫోటో అందరిని ఆకర్షించింది ఆ ఫోటో ఎవరిది అంటే ఆ పెళ్లి కుమారుని తల్లిది నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి అంటే పెళ్లి కుమారునికి ఎంతో ఇష్టం వారి ఇంట్లోనే దేవుని గదిలో కూడా అమ్మ చిత్రపటాన్ని పెట్టి ప్రతిరోజు నమస్కరిస్తూ ఉంటాడు ఆ పెళ్లి కొడుకు. అనారోగ్యంతో తల్లి మృతి చెందడంతో ఆయన ఎంతో దిగ్భ్రాంతికి లోనయ్యారు అమ్మంటే ఎంతో ఇష్టం ఆయనకు కొద్ది రోజులు దేవుడే లేడు అని అనుకున్నాడు కానీ జన్మనిచ్చిన అమ్మ నాకు దేవత అని అమ్మ చిత్రపటాన్ని ఇంట్లోనే పూజ గదిలో పెట్టి నిత్యం పూజలు చేస్తున్నాడు పూర్తి వివరాలు కెళ్తే చొప్పదండి పట్టణానికి చెందిన సింహాచలం శశికళ జగన్మోహన్ స్వామి చిన్న కూతురు సుప్రియ అలియాస్ విష్ణుప్రియ కు వివాహము హైదరాబాద్ కు చెందిన తౌ టం వెంకటేశ్వర్లు జయలక్ష్మిదంపతుల ఏకైక పుత్రుడు నవీన్ కుమార్ తో వివాహం నిశ్చయమైంది చొప్పదండి పట్టణంలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు నిర్వహించారు తల్లిని మర్చిపోలేని ఆ పెళ్ళికొడుకు హైదరాబాద్ నుండి వచ్చేటప్పుడు అమ్మ ఫోటో ను వెంట తెచ్చుకున్నారు ఆకర్షణీయంగా సాంప్రదాయబద్ధంగా అలంకరించిన పెళ్లి పందిరిలో దేవుళ్ళ పక్కన అమ్మ ఫోటో నిలిపి అమ్మ ఉన్నదని సంతోషాన్ని నింపుకున్నాడు దీనిని చూసిన పెళ్లికి వచ్చిన పెద్దలంతా కుమారుడు అంటే ఇలా ఉండాలి అని అందరూ ఆయనను కొనియాడారు ఏది ఏమైనా పెళ్లి పందిరిలో జన్మనిచ్చిన తల్లిని దేవుళ్ళ పక్కన నిలపడం చాలా గొప్ప విషయమని పలువురు పేర్కొంటున్నారు పెళ్లి మండపంలో తల్లి ఫోటో పెట్టడంతో అమ్మ దీవెనలు అందాయని ఆయన ఆనందాన్ని వెలిబుచ్చాడు.

# చొప్పదండి వార్త



## వైభవంగాజరిగిన శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం గంగాధర

గంగాధర... ప్రభాత వార్త



మండలం గర్షకుర్తి గ్రామం లో స్వయంబు వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికీ శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని స్వామి వారికీ ఫల ఫంచా మృతాలతో అభిషేకం మరియు స్వామి వారికీ కళ్యాణం అనం తరం అయ్యప్ప స్వాములకు బిక్షవితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ కల్వకోట శ్రీనివాస్ రావు అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## నేడు గంజాయి అనర్థాలపై అవగాహన సదస్సు

చొప్పదండి ప్రభాతవార్త

పట్టణము లోని హరి కిషన్ ఉప్పనపల్లిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో గంజాయిఅనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న ఉదయం 10 గంటలకు చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అబ్కారీ శాఖ సూపరింటెండెంట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాల బారిన పడితే కలిగే అనర్థాలపై ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పలు కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. పాఠశాల విద్యార్థుల ర్యాలీ ఉంటుందని, అలాగే ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు ఈ మేరకు ఈనెల 7వ తేదీ నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో నిర్వహించేఅండర్ 17 విభాగములోరాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) చొప్పదండి విద్యార్థులు టి. ఆశిత్ (9 వ తరగతి), ్ర..అక్షయ . అంజలి(9వ తరగతి) ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. నవంబర్ 23 వ తేదీన జడ్పిహెచ్ఎస్ చింతకుంట లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను, ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కొమురోజు కృష్ణను పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే విద్యార్థులను అభినందించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేములవాడ డివిజన్ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా దూరమై 68 సంవత్సరాలు అవుతున్నప్పటికి రాజ్యాంగం రూపకంగా నేటికీ జీవిస్తూనే ఉన్నారని, తన తుది శ్వాస వరకు దేశ ప్రజలకు రక్షణ కవచాన్ని అందించాలనే లక్ష్యంగా నిరంతరం శ్రమించి దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి అని గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మహనీయుల ఆశయాలను సాధించుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, దుమ్ము ఆనంద్, గుండ థామస్, ఆవునూరి ప్రభాకర్, జింక శ్రీధర్, గుర్రం తిరుపతి, సంటి మహేష్, మూల కిషోర్, సిరిగిరి శ్రీకాంత్, లింగంపల్లి కిరణ్, బొడ్డు రాములు, పిట్టల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, న్యాత మహేష్, సంటి రాజేందర్, నేదురి శ్రీకాంత్, లక్కే రవి, లక్కే దినకర్, మ్యాకల ప్రశాంత్, మ్యాకల రాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతకు సైన్స్ విద్య దోహదం

**- ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతకు సైన్స్ విద్య దోహదం చేస్తుందని ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇన్‌స్పైర్ అండ్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విద్యా, వైజ్ఞానిక ఆవిష్కృతులను ఆసక్తిగా వీక్షించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొద్ది కాలంగా మన ప్రాంతం నుండి విద్యార్థులు విద్యా, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పరంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారని, ఉపాధ్యాయులు పిల్లల్లో దాగి ఉన్న



సృజనాత్మ కతను వెలికి తీసే బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే మ్యూజియం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పరిశుభ్రత కూడా ధర్మంలో ఒక భాగమే

**- విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఆలయ పరిసర ప్రాంతంలో అవరి శుభ్రము, ప్లాస్టిక్ కవర్లు ఉండరాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రము కూడా ధర్మంలో ఒక భాగమైనని తెలిపారు. తెలంగాణలోని అతిపెద్ద దేవాలయమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పరిశుభ్రతలకు పెద్దపీఠ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు, శ్రీపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన చెన్నమనేని వికాస్ రావు

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వికాస్ రావు ప్రారంభించారు.అనంతరం సభకు అధ్యక్షత వహించిన సత్రం గౌరవాధ్యక్షులు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ, బ్రాహ్మణ సత్రం లో మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని కోరగానే మంజూరు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సత్రం ఆధ్వర్యంలో వేద సభలు నిర్వహించినట్లు వివరించారు. డాక్టర్ వికాస్ రావు మాట్లాడుతూ, వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే బ్రాహ్మణులకు అన్నదానం చేయడం అభినందనీయమని, సత్రం మరింత అభివృద్ధి సాధించి మున్ముందు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, అల్లాడి రమేష్, బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ మధు రాధా కిషన్, గర్శకుర్తి వెంకన్న, మామిడిపల్లి వెంకన్న, చొప్పకట్ల దేవేందర్, మధు రఘునందన్, ప్రతాప సుధాకర్, మునుగోటి రాజన్న, ఈశ్వర గారి సుధాకర్, బుడంగారి మహేష్, కేశన్న గారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలి

ప్రభాత వార్త కోనరావుపేట:



యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలి అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు శుక్రవారం కోనరావుపేట మండలం లోని మంగళపల్లి గ్రామంలో ఆరె క్షత్రియ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూబాల్యంలోనే కత్తి దూసిన ఘనుడు ఛత్రపతి శివాజీ.శివాజీ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవడానికి శివాజీని మార్గదర్శకంగా తీసుకోవడం అభినందనీయం. బాల్యంలోనే పేద ప్రజల కోసం అన్యాయాన్ని ఎదిరించిన వాడిగా పేద ప్రజల పక్షాన పోరాటం చేశాడు మంగళపల్లి ప్రజల చిరకాల కోరిక రోడ్డు నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది.కోనరావుపేట మండలంతో పాటు నియోజకవర్గాన్ని రంగంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా..జిల్లాను సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పథంలో తీసుకపో తున్నామని అన్నారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మండల కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి ఆరె కటికే సంఘ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులకు గుర్రం అశోక్ లు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణ దార్శనికుడు వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు.దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపర చడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి మరువ లేనిదన్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లారపు ప్రశాంత్ నాయకులు సాయి భరత్, శివ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త



## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చందుర్తి డిసెంబర్ 6 ప్రభాతవార్త :



మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టుకు నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్నారన్న సమాచారం మేరకు చందుర్తి మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు, మధ్యాహ్నం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో విజయోత్సవాలు ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన మాత్రం అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తుం దన్నారు,బీ ఆర్ ఎస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు, అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సైతం నివ్వరా పోతున్నాడన్నారు ప్రశ్నించే గొంతులను నొక్కడం ముమ్మాటికి నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుట వద్దామని వాపోయారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రజా సంక్షేమం సుపరిపాలన పట్ల శ్రద్ధ పెట్టాలి కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడంపైనే ప్రత్యేక దృష్టి సారించిందని విమర్శించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని హితవు పలికారు, ఈ కార్యక్రమంలో చందుర్తి ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పెగ్గర్ల రమేష్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయపరిసరాలు కిటకిట లాడాయి.పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు.దాదాపు 30 వేల పైచిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు

**- ప్రజల మద్దతుతో 5సార్లు ఎమ్మెల్యే అయిన శ్రీదర్‌బాబు**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రభుత్వ నిర్వాహణలో తమ నాయకుడు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పాత్రను చూసి మతి భ్రమించి పిచ్చి పిచ్చి మాటలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతున్నాడని మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఆకుల కిరణ్ అన్నారు. శుక్రవారం మంథనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పాల్గొన్న యువ వికాస సభ సక్సెస్ కావటంతో పాటు మంథని ప్రాంతానికి ముఖ్యంమంత్రి అనేక వరాలు ప్రకటించటంతో మాజీ ఎమ్మెల్యేకు మతిభ్రమించి పోయిందని వారు అన్నారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయటానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు కీలక భూమిక పోషించారన్నారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పాల్గొనే బహిరంగ సభ మూలంగా పోలీసులు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేవిదంగా ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారని అది గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కూడ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు పెట్టారని వారు గుర్తు చేశారు. సభకు తరలివెళ్లే మహిళలకు, కార్యకర్తలకు ఆహారప్యాకెట్లు, నీళ్ల బాటిళ్లు తప్పు ఎలా అవుతుందని వారు అన్నారు. గతంలో కెసిఆర్ మీటింగ్‌లకు వెలితే మందుబాటిళ్లు ఇచ్చిన విషయం మరిచిపోయార అని వారు అన్నారు. మ్యుమంత్రి సభకు వచ్చిన వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించామని అదేవిధంగా ముఖ్యమంత్రి సభద్వార పాఠశాలల విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు విద్యాశాఖ అధికారులు ఆరోజు సెలవు ప్రకటించారని అన్నారు. గతంలో విద్యాశాఖ ద్వార జీవోలు ఇచ్చి పాఠశాలలు బంద్ చేయించలేదా దమ్ముంటే చర్చకు రా మేము వస్తాం అని వారు అన్నారు. అభివృద్దే ధ్యేయంగా ముందు సాగుతున్న మంత్రి శ్రీధర్‌బాబు పైన తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు కార్యకర్తలుచూస్తూ ఉరుకోరని తగిన విధంగా బుద్ధి చెపుతారని వారు అన్నారు. మంథనిలో ఉనికి కోల్పోయిన పుట్ట మధు కేవలం ఉనికి కోసం తాపత్రయ పడుతున్నాడని ఆయన అన్నారు. మరోసారి మంత్రి శ్రీధర్‌బాబుపైన, శ్రీనుబాబుపైన అవాక్కులు చెవాక్కులు మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నూకల బానయ్య, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, బూడిద శంకర్, కుడుదుల వెంకన్న, రాంరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని వార్త



# నేడు సుబ్రమణ్యస్వామి షష్టి

**- భక్తుల కోసం అయ్యప్ప దేవాలయంలో ఏర్పాట్లు**

మంథని - ప్రభాతవార్త

శ్రీ సు బ్రమణ్యస్వామి షష్టిని పురస్కరించుకుని శనివారం మంథని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలోని సుబ్రమణ్యస్వామి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయ్యప్ప దేవాలయంలో కొలువు తీరిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో నేడు స్వామివారిని దర్శించుకుంటే కుజదోషం, కాలసర్పదోషంతో పాటు అన్ని రకాల దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం ఈ సందరంగా ఆలయాన్ని ప్రత్యేకంగా ఆలకరించినట్లు ఆలయ పూజారి తెలిపారు.

# జాతీయస్థాయి పంచాయితీ అవార్డుకు ఎంపికై చిల్లపల్లి

మంథని - ప్రభాతవార్త



కేం ద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ స్థాయి పంచాయితీ అవార్డు 2024 మంథని మండల చిల్లపల్లి గ్రామం ఎంపికైనట్లు ఎపిఎం పద్మ తెలిపారు. దీన్‌దయాళ్ పంచాయత్ సాత్ వికాస్ పురస్కార్ కేటగిరిలోని వుమన్ ఫ్రెండ్లీ పంచాయత్ (డబ్ల్యూఎఫ్‌పివి) అవార్డు గ్రామానికి దక్కింది. కాగా పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయితీకి ఈ అవార్డు రావటం తమకు ఎంతో సంతోష కరమన్నారు. కాగా జాతీయ స్థాయిలో చిల్లపల్లి గ్రామానికి అవార్డు రావటంతో మంథనికి జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు రానున్నది.

# నేటి నుండి మంథనిలో దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణలోని శ్రీదత్తాత్రేయ దేవాలయంలో శనివారం నుండి దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 7ద తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే ఈ నవరాత్రి వేడుకల్లో ప్రతిరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహిస్తారు. ఈ నవరాత్రుల్లో ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 10గంటల వరకు ప్రత్యేక భజనకార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా 9రోజుల పాటు దేవాల యంలో భకు త్తలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటంతో పాటు నవరాత్రి ఉత్సవాల అనంతరం దేవాలయంలో అనఘదేవీ వ్రతాన్ని నిర్వ హించనున్నట్లు దేవాలయం పూజారి కొల్లారపు వెంకటరాజం తెలిపారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

బుగ్గారం ప్రభాతవార్త 6:



డిసెంబర్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి వారి చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించి ఆయన అడుగుజాడలో నడవాలని ఆయన ఆశయాలను అనుగుణంగా నడుచు కోవాలని ఆ మహనీయుడు చూపిన సన్మార్గంలో నడవాలని పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నక్క చంద్రమోళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క జితేందర్, ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ లక్ష్మణ్, నగునూరి నర్సా గౌడ్, జగ శ్రీనివాస్, లింగన్న, డి.ఎస్.పి మండల నాయకులు దూడపోషరాజ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు దూడ లక్ష్మణ్, నక్క పేది రాజు, నక్క కిషోర్, ఒక్క సాగర్, దూడ అంజి, ఆర్.ఎం.పి మహేష్ స్వామి,నక్క శంకర్, బుగ్గారం గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ప్రభాత వార్త ఎలిగేడు

ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు పాలకులు అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయాలన్నారు బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని చైతన్యం కావాలన్నారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు

# ఆర్.జి త్రీ, ఏపీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

రామగిరి ప్రభాతవార్త:



దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు డిసెంబర్ 7 (శనివారం) నాడు దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిం చబడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దివ్యాంగులకు క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయబడునని తెలిపారు. సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాలలో ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లయితే శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్

పెద్దపల్లి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ , మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ , దుద్దిల్ల శీను బాబు ల కు అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ముస్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల యూ ప్రతి ఒక్కరు కొనసాగించాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్ ,చిలుక రాజేశం, కల్లేపల్లి దేవేందర్, ఆర్నకొండ నరసయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపల్లి తో పాటు పాల్గొన్నారు.

# మెకానికల్ ఎప్పటికీ ఎవర్గ్రీన్ సబ్జెక్ట్

**-ఆర్ ఎఫ్ సి ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్**

రామగిరి ప్రభాతవార్త:

మెకానికల్ లేనిచే మిగితా బ్రాంచ్లు లేవని,మెకానికల్ ఎప్పటికి ప్రపంచంలో ఎవర్ గ్రీన్ సబ్జెక్టు అని రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ మెకానికల్ విభాగ అధిపతి డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అర్ధోబోటిక్స్ రోబోటిక్స్ పై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది.కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ముఖ్యఅతిధిగా రమేష్ ఠాకూర్ హాజరై ప్రసంగించారు.ఇంజనీరింగ్ లో మెకానికల్ ప్రస్తుత కాలంలో ప్రాధాన్యత తగ్గినా విద్యార్థులు భయపడాల్సింది ఏమి లేదన్నారు. మెకానికల్ ఎప్పటికీ ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టు అన్నారు. సివిల్, ఎలక్ట్రికల్, మైనింగ్ లాంటి బ్రాంచ్ లన్ని మెకానికల్ పైన ఆధారపడినవే అన్నారు. మెకానికల్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. మంథని జెఎన్టియుకు ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి ఆర్ఎఫ్సిఎల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అంతా రోబోటిక్స్ లో అన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్నోవియన్స్ టెక్నాలజీ కు చెందిన ట్రెయినర్స్ సతీష్ పడినాల్, శేఖర్లాల్, ఫ్యాకల్టీ సలహాదారు పి స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి లోకేష్, బి శ్రీనాథ్, వై లావణ్య, ఎం సంగీత, ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# పొత్కపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం.

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవర ణలో ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ ఆల్లా సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఆదివారం ఉదయం 9:00 గంటలనుండి మధ్యా హ్నం 2:00 గంటలవరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడును.50 సంవత్సరాలు పై బడినవారు,చూపు మందగించిన వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి తెలిపారు

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్‌కు వినతి

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి భార్గవరాం మాట్లాడుతూ గొల్లపల్లికి కేటాయించిన ఎస్సి గురుకుల పాఠశాల ధర్మపురి మండలం మగ్గిడిలో నిర్వహిస్తున్నారని అట్టి గురుకులాన్ని గొల్లపల్లి మండల కేంద్రంలో కేటాయించిన స్థలంలో నిర్మాణం చేసి గొల్లపల్లికి తరలించాలని,మండల కేంద్రం లో రోడ్డు విస్తరణ, సెంటర్ లైటింగ్, డివైడింగ్ పనులు ఎన్నికలకు ముందు హడావుడి చేసి వదిలేసారని అట్టి విస్తరణ పనులను తిరిగి ప్రారంభించాలన్నారు, సర్వేనెంబర్ 119 లో మోడరన్ ఎలక్ట్రిక్ స్మశాన వాటిక నిర్మాణ చేయడానికి కోటి రూపాయల బడ్జెట్ను కేటాయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా పెంచాలని, పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఉండటానికి క్వార్టర్లు నిర్మించాలని కోరారు. గొల్లపల్లిలో ఉన్న ప్రధాన ఆలయాలైన కళ్యాణ రామచంద్రస్వామి ఆలయానికి చుట్టు ప్రహరి గోడ నిర్మాణం చేయాలని, అయ్యప్ప ఆలయానికి సిసి రోడ్డు పైపులైను మంజూర్ చేయాలని అలాగే మండల కేంద్రంలోని యువతకు జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం కార్యదర్శి చెవులమద్ది హనుమాండ్లు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బంగురుపు తిరుపతి,కాళ్ళ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త, ఎలిగేడు:



ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు పాలకులు అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేయాలన్నారు బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని చైతన్యం కావాలన్నారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు సిఐ అన్న ప్రసాద వితరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రీయ నగర్ లో గల అయ్యప్ప దేవాలయంలో గత 15 సంవత్సరాలుగా నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శుక్రవారం తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్రి అనిల జగదీష్ దంపతులు, కూతుళ్లు అస్మిత, ఆశ్రిత లు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితర కార్యక్రమాన్ని అందించారు. సిఐ జగదీష్ సతీమణి కూతుళ్లు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదన వడ్డించారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల ర్పిం చారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నికి పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. అనంతరం రాష్ట్ర ఈసీ మెంబర్ నల్లశ్యామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడని ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామాజిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.జగిత్యాల జిల్లా మాలసంఘం అధ్యక్షులు సురమల్ల సతీష్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బోజనపు శ్రీనివాస్. మాల సంఘం మండల అధ్యక్షులు పొనగంటి రాజారత్నం, రజక సంఘ అధ్యక్షులు కలకోట సత్యం, మ్యాదరి రమేష్,బొల్లం రమేష్,బొడుగం గంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ పాత్రికేయులు మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కట్ట శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు ఆయనకు భార్య,కూతురు ఉన్నారు.ఆయన మృతి పట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొల్లె రాజన్న సంతాపం ప్రకటించి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ కు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఆయన మృతి తీరని లోటన్నారు,పాత్రికేయులు గందేశ్రీ వేణు, ముస్కు కర్ణాకర్ రెడ్డి,బొమ్మేన కుమార్,గట్ల శ్రీధర్,బుర్ర మహేష్, సందెవేణి ప్రభాకర్, చౌటపెల్లి తిరుపతి,మహంకాళి చంద్ర శేఖర్,అంకం భూమయ్య, ఇతర పాత్రికేయులు సంతాపం ప్రకటించారు.

# నృసింహాలయాన్ని దర్శించుకున్న తోగుట పీఠాధిపతి

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి శుక్ర వారం దర్శించుకున్నారు. పీఠాధిపతి దేవాలయంలోకి రాగానే దేవస్థానం అధి కారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం తో ఆహ్వానించారు. అనం తరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో పీఠాధిపతి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం తో పాటు చిత్రపటాన్ని ఆయనకు అందించారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**-మహనీయున్ని ఆశయాలను కొనియాడిన మాల సంఘం నాయకులు**

ఎండపల్లి, ప్రభాతవార్త:



డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి,సందర్భంగా మండల కేంద్రంలో మాల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘన ,ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు,దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి భారతరత్న డా. అంబేద్కర్ అని, ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల తిరుపతి, బంద్ర.గంగాధర్ , దేవి రవీందర్,దేవి అనిల్ కుమార్,శ్రీనివాస్ రాజలింగయ్య, స్వామి జూపాక నరేష్ దేవి చందు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త:

స్థానిక దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



వేడుకల్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, దళిత సంఘాల నాయకులు చిలుముల లక్ష్మణ్, దుర్గం రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- పెగడపల్లి ఎస్ఐ రవి కిరణ్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి ఎస్ ఐ రవి కిరణ్ శుక్రవారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో 50 కి పైగా కంపెనీలు పదవ తరగతి నుండి ఎంటెక్ విద్యా ర్హత కలిగిన వారికి తగిన ఉద్యోగాలు కల్పించబడతాయన్నారు .ఫార్మసీ, ఐటి, బ్యాంకింగ్, సెక్యూరిటీ తదితర కంపెనీలలో ఉద్యోగాల కోసం ఇంట ర్వ్యూలు నిర్వహిస్తారని ఎస్సై తెలిపారు. ఆసక్తి గల యువత పోలీస్ శాఖ క్యూఆర్ కోడ్ లో నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గోవిందారాం విద్యార్థుల ఎంపిక

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని గోవిందారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. పాఠశాలకు చెందిన నగేష్, నవదీప్, రజిత, స్రీనాలు ఎస్‌జిఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ లక్ష్మీరాం తెలుపుగా, ఈ విద్యార్థులు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆప్సాక్‌హుస్సేన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కవితశోభన్, గ్రామ పెద్దలు అభినందించారు.

# వడ్డెరలను ఎస్టీలో చేర్చాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అణగారిన వర్గాలకు చెందిన వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కు వినతి పత్రం అందించారు. తెలంగాణ ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు పిలుపుమేరకు ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందించారు. తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ప్రభుత్వం స్పందించి వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఒడ్డెర కులాన్ని ఎస్టీలలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఇరుగాదిండ్ల వేణు, నేరెళ్ల గ్రామ అధ్యక్షులు ఇరుగాదిండ్ల రఘపతి, గొల్లపెల్లి మండల అధ్యక్షులు ఇడగొట్టి గంగయ్య, గ్రామ అధ్యక్షులు మగని మహేష్, ఉపాధ్యక్షులు దండ్ల లక్ష్మన్, కార్యదర్శి దండ్ల గంగధర్, కోశాధికారి గండికోట విజయ్,మగని రవి,శివరాత్రి శరత్ కుమార్, దండ్ల రాజేందర్ మరియు కుల సభ్యులు పాల్గొన్నారు

# ఏడాదిలో పెద్దపల్లికి రూ. వెయ్యి కోట్లు నిధులు

**పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం**

**అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీ**

**సిఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతానికి కృతజ్ఞతలు..**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రభాతవార్తా

రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే , తాను ఎమ్మెల్యే గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏడాదిలో పెద్దపల్లి నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయించానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం పెద్దపల్లిలో ఆర్టీసీ బస్ డిపో మంజూరు చేయించానని , ఉమ్మడి జిల్లాకు వర ప్రదాయనిగా నిలవబోయే పత్తిపాక రిజర్వాయర్, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు పెద్దపల్లి వాంఛ బైపాస్ రోడ్డు, కోర్టు భవనం, ఓదెల మండలం రూపు నారాయణపేట మానేరు హై లెవెల్ వంతెన నిర్మాణం , పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు పెంచుతూ , ఇందిరా మహిళా స్వశక్తి భవనం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ నూతన భవనానికి నిధులు మంజూరు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా, రోడ్లు, భవనాల శాఖ పెద్దపల్లి మున్సిపల్ కు , సుల్తానాబాద్ మున్సిపల్ కు, విద్యుత్ శాఖ ద్వారా , వ్యవసాయ శాఖ ద్వారా నిధుల మంజూరు, రైతులకు గాను 243.80 కోట్లు రుణమాఫీ చేశామని, రైతు బీమా తో 209 మరణించిన రైతు కుటుంబాలకు 10.95 కోట్లు, ఇప్పటి వరకు సన్న రకాల వడ్ల రైతులు 10,488 రైతులకు 35.33 కోట్ల రూపాయలు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని వ్యవసాయ మార్కెట్ల గిడ్డంగులకు 1.81 కోట్లు, నీటిపారుదల శాఖ ద్వారా మంచి నీటి సరఫరా కు 2.06 కోట్ల రూపాయలను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారాలతో , జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో మంజూరు చెపించానని ప్రకటించారు. నూతనంగా ఎలిగేడు పోలీసు స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీసు స్టేషన్ తో పాటు మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మంజూరు చేపించానని తెలిపారు. రానున్న నాలుగేళ్లలోపు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లాలోని చివరి ఆయకట్టు భూములకు సాగు నీరందిస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్, ధర్మపురి, చొప్పదండి, రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో 2లక్షల 40 వేల ఎకరాలు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే సస్య శ్యామలమవుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2లక్షల వరకు రైతు రుణ మాఫీతో 80 శాతం మందికి ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 3500 మంది సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా, 2వేల మందికి పైగా రూ. 9.5కోట్లను మంజూరు చేసి పంపిణీ చేసినట్లు, 140 మందికి వివిధ ఆస్పత్రుల్లో వైద్య ఖర్చుల కోసం ఎల్ఓసీలు ఇప్పించానని తెలిపారు. 1309 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 13.10 కోట్లు, 300 పేద విద్యార్థులకు గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్పై గతంలో పదేళ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం జూటా మాటలు చెప్పి రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లికి చుక్క నీరైనా సాగు నీరందించారా ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు 40శాతం మెస్ ఛార్జీలను పంచామన్నారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తూ ఉద్యోగాలు కల్పించామని, ఏడాది కాలంలో 61వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కిందన్నారు. రానున్న నాలుగేళ్ల కాలంలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ముందు వరసలో నిలుపుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి గారు పాల్గొన్న యువ వికాసం విజయోత్సవ సభ విజయవంతం పట్ల విజయోత్సవ సభ విజయవంతంలో పాలు పంచుకున్న జిల్లా, నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు, జిల్లాలోని ప్రజలకు ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబుల సహకారంతో గతంలో ఏ ప్రజాప్రతినిధి చేయని విధంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియాకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ నాయకులు బుషనవేని సురేష్ గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, సందనవేని రాజేందర్ యాదవ్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, సింగిల్ విండో చైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల లో పరిజ్ఞానం పెంపు: ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని ఎమ్మెల్సీ రగోతం రెడ్డి పేర్కొన్నారు 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన2024 మరియు 12వ ఇన్స్పైర్ అవార్డు మానాక్ 202324 యొక్క సైన్స్ కు సంబంధించిన జగిత్యాల జిల్లా ప్రదర్శన జగిత్యాల పురాతన హై స్కూల్ నందు 6 మరియు 7వ తేదీలలో ఏర్పాటు చేయనైనది. ఇట్టి ప్రదర్శనలో రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన విభాగంలో ఏడు థీమ్స్ (విషయాలు) కు సంబంధించిన 214 ప్రదర్శనలు మరియు ఇన్స్పైర్ అవార్డు మానాక్ కు సంబంధించిన 65 ప్రదర్శన లతో మొత్తం 279 ప్రదర్శనలు వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తీసుకురావడం జరిగింది. ఈ సైన్స్ ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శ్రీ.కూర రఘోత్తం రెడ్డి మరియు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ శ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. రాము విచ్చేసి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ ఏ ప్రాంతం అయితే శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మీ కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని మీ కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీమతి. అడ్వాల జ్యోతిలక్ష్మణ్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మీలో ఉన్న శాస్త్రీయ, కొత్త ఆలోచనలను ప్రదర్శించే గొప్ప ప్లాట్ ఫార్మ్ ఇదని, ఇట్టి సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, కరోనాకాలం నుండి సెల్ఫోన్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుందని, సెల్ఫోన్ వినియోగం తగ్గించి వాటి నుండి వచ్చే మంచిని మాత్రమే గ్రహించాలని విద్యార్థులకు సూచించారు. గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కే. రాము గారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్థాయిలో మన జగిత్యాల జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం గురించి జిల్లా సైన్స్ అధికారి శ్రీ. మచ్చ రాజశేఖర్ మాట్లా డుతూ శాస్త్రీయ పరిజ్ఞానం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని మరిన్ని కొత్త ఆలోచనలతో బాల శాస్త్రవేత్తలు ముందుకు రావాలని కోరినారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు గుట్రాజు పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు పర్యావరణహితాన్ని తెలుపుతూ చేసిన నృత్యం ఆహూతులను ఆకట్టుకుంది. ముఖ్య అతిథులు విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్సీ ఈఆర్టీ పర్యవేక్షకులు శ్రీ. పి. సురేందర్ గారు, జగిత్యాల మండల విద్యాధికారులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలను సుమారుగా 1325 మంది విద్యార్థులు సందర్శించి ఉన్నారు.




# రాజ్యాంగం నిర్మాణంతోనే సమాన హక్కులు ; ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

భారత రాజ్యాంగ నిర్మాణంతోనే దేశంలో సమాన హక్కులు కలిగి ఉన్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ...నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని నివాళులు అర్పిస్తూ వాస్తవంగా భారతదేశం ప్రపంచ దేశాలలో గుర్తింపు పొంది కీర్తి ప్రతిష్టలు నిర్వహింప చేయబడుతున్నాం అంటే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మార్గదర్శంభారతదేశం మన దాయ దేశాలతో పోల్చి చూస్తే ఈనాటికి కూడా ఒక ప్రజాస్వామ్యుత దేశంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ దేశం పుర అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్ల కలుగుతుందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కలిగింది అంటే అంబేద్కర్ చొరవనాడు అంబేద్కర్ దూర దృష్టితోని రాజ్యాంగంలో ఆర్టికల్ 4 అనుగుణంగా నూతన రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్రాలకు ప్రమేయం లేకుండా కేవలం కేంద్ర ప్రభుత్వాల పరిధిలో నిర్ణయం తీసుకోబడే విధంగా నూతన రాష్ట్రాల ఏర్పాటు కానీ సరిహద్దు మార్పు గాని జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేర్చడం రాష్ట్ర ఏర్పాటు కల సహకారం కాగలిగిందితెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తుంది మనం సాధించవలసిన ప్రగతి ఇంకా ఎంతో మిగిలి ఉందితెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విద్యార్థులు నిరుద్యోగ యువత పద్మ త్యాగాలు బలి దానాల తోని కేంద్ర ప్రభుత్వాన్ని స్పందింప చేయడం జరిగిందిఅటువంటి విద్యార్థులు నిరుద్యోగ యువత కల సహకారం కావాలి అంటే విద్యార్థులకు మెరుగైన విద్య విధానం అమలు చేయబడడం తో పాటుగా యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు ప్రధానంఅటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పనలో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నప్పటికీ ఇంకా కూడా చేయవలసినటువంటి నియామకాలు కానీ విద్య విధానం గాని నా సార్ అందరికి సమానం అయినటువంటి విద్య అవకాశాలు ఏర్పాటు కల్పించ చేయబడాలి ఉద్యోగ అవకాశం అనేది ఉపాధి అవకాశం ఉపాధి అవకాశం ప్రధానం సామాజిక నిర్మాణం మనకు ప్రధానమైన లక్ష్యంసామాజిక నిర్మాణం దిశగా లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో చేయబడుతున్న జాతీయ రాజకీయ కుల గణన అనేది గమనిస్తున్నాం రాజకీయ కుల గణన అనేది కేవలం సర్వేలకే పరిమితం కాకుండా ఎవరి హక్కులు వారికి లభింపచేయబడే ముఖ్య సమాజంలో నిరుపేదలు దళితులు ప్రధానంగా తదుపరి శ్రీ గి లు బలహీన వర్గాలు వారందరికీ జనాభా ప్రాతిపదికన హక్కులు రాజకీయ అంశం ప్రదానం రాజకీయ అంశం ప్రధానంగా వారికి హక్కులు వారికి కల్పింప చేయడం తో పాటుగా వారికి కావలసిన విద్య ఉద్యోగాల కల్పనలో కూడా నిధుల వెచ్చింపు కూడా ప్రదానం ఏ తెలంగాణ రాష్ట్రం లో రాజకీయ కుల గణన చేపట్ట బడడం జరుగుతుందో దేశానికి ఆదర్శంగా నిలబడే విధంగా చేపట్టే అటువంటి జన గణన ఈ జన గణన లో కుల గణన కూడా చోటు చేసుకోవాలి కేవలం జనాభా లెక్కలకే పరిమితి కాకుండా జనాభా గణన లో కుల గణన కూడా చర్చ కలిగితే సమాజంలోని ఏ వర్గం ఏ మేరకు అభివృద్ధి జరగడం జరిగింది ఇంకా ఏ మేరకు ముందుకు పోవాల్సి ఉందో ఆవశ్యకత ఉంది అనేది తెలియజేస్తుంది ఆ విధమైనటు వంటి చర్యలు చేపడ కలిగినప్పుడు మాత్రమే మనం అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అర్పించే వాళ్లం అవుతాం ఇది ఒక రాజకీయ అంశం కాకుండా సామాజిక బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా అందరం కూడా అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని రాజకీయ అంశం కానీ సామాజిక అంశం కానీ రాజ్యాంగ విలువలను కాపాడ కలగాలి

